www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 163 | మంగళవారం 6, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## అసెంబ్లీలో ఇక జలయుద్ధం

●పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

●రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత

●సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

వార్త 2లో

## రేవంత్ నిర్ణయాలపై సానుకూలత

●జయజయహే రాష్ట్రగీతంగా మార్చడంపై హర్షాతిరేకాలు

●జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావుల కూడా ప్రబుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరిక పోకడలు లేని చిహ్నామే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి.



## బిసి సంక్షేమానికి 20 వేల కోట్లు కేటాయించాలి


### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కకు కవిత లేఖ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బీసీ సంక్షేమం కోసం 2024-25 బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమాకుఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ప్రస్తావించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లవుతుందని, బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిధులు దోహదపడుతాయని అభిప్రాయపడ్డారు.

## ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్‌గా హనుమంత రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



సమాచార పౌరసంబంధాల శాఖ నూతన ప్రత్యేక కమిషనర్‌గా ఎం హనుమంత రావు సోమవారం మాసాబ్ ట్యాంక్ సమాచార్ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అశోక్ రెడ్డి హార్టికల్చర్ డైరెక్ట ర్‌గా బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో కమిషనర్‌గా ఎం హనుమంత రావు నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన కమిషనర్ ఆ శాఖ అధికారులతో సమావేశమై శాఖాపరమైన వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ముఖ్యంగా అట్టడుగు స్థాయిలో ప్రచారం చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు అందుకు అణుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. సచివాలయంలో ఐఅండ్ పిఆర్ ప్రత్యేక కార్యదర్శిగా కూడా ఆయన బాధ్యతలు చేపట్టారు.కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఫ్‌డీసీ కిషోర్‌బాబు, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జాయింట్ డైరెక్టర్లు జగన్, వెంకట్ రమణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సీఐఈ రాధాకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

### కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతంపై సమీక్ష

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం కానున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

## చిన్న పత్రికలకు ఊపిరిలూదాలి

### పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి హనుమంతరావుకు దాస్ వినతి







హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఏళ్ళతరబడి పెండింగ్ లో ఉన్న చిన్న పత్రికల సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆయా పత్రికల మనుగడకు ఊపిరిలూదాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ ఎం. హనుమంత రావును తెలంగాణ చిన్న మధ్య తరహా పత్రికల, మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాస్ మాతంగి కోరారు. ఈ మేరకు ఆయా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన హన్మంతరావుకు పుష్పగుచ్ఛం అందించారు. చిన్న మధ్య తరహా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనల బిల్లులు ఏడాదిన్నర కాలంగా ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్నాయని, ఆయా బిల్లులను వెంటనే విడుదల చేసి చిన్న పత్రికల మనుగడకు ఊపిరి ఊదాలని కోరారు. ఆరేళ్లుగా 2018నుంచి అఫ్ గ్రేడ్ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నామని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు చిన్న మధ్య తరహా పత్రికల అఫ్ గ్రేడ్ ప్రక్రియ తక్షణమే చేపట్టాలన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో అడహక్ బేసిక్ లో 2020 లో కొన్ని పత్రికలకు ఎంపానల్ మెంట్ జరిగిందని, పూర్తి స్థాయి ఎంపానల్ మెంట్ చేపట్టి, మూడేళ్లుగా నిరీక్షిస్తున్న ఆయా పత్రికలను ఎంపానల్ మెంట్ చేసి ఆదుకోవాలన్నారు. ఐఅండ్ పిఆర్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల 25 రోజుల అటెండెన్స్ ను పరిగణనలోకి తీసుకుని యాడ్ లు ఇస్తున్నప్పటికి వాటికి తోడు మునుపటి మాదిరిగా క్లాసిఫైడ్, ఎల్ ఏ యాడ్ లు ఇవ్వాలని, మ్యాగజైన్స్ కూడా ప్రతినెల యాడ్ లు ఇవ్వాలని కమీషనర్ దృష్టికి తెచ్చారు.ప్రతి నెల రెగ్యులర్ గా ఇచ్చే యాడ్ లను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.ఐఅండ్ పిఆర్ కమీషనర్ అక్రిడిటేశన్ కార్డులు కల్గిన దిన పత్రికల ఎడిటర్లకు హైదారాబాద్ లో, మ్యాగజైన్స్ ఆయా జిల్లాలో ఇళ్ళ స్థలాలిచ్చి జర్నలిస్టులందరికీ గూడు కల్పించాలని విన్నవించారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆదుకోవాలన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

### ఇడి పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత ఈడీ కేసు పిటిషన్‌పై విచారణ ఈనెల 16వ తేదీకి వాయిదా పడింది. అదే రోజున తుది విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. విచారణ సందర్భంగా ఈడీ నోటీసులకు కవిత హాజరుకావడంలేదని సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చిన అడిషినల్ సొలిసిటర్ జనరల్. ఈ ?క్రమంలో ఈడీ నోటీసులను సవాల్ చేయడం వల్లే హాజరుకాలేదని చెప్పిన కవిత తరఫు లాయర్ కపిల్ సిబల్. అనంతరం, కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అభిషేక్ బెనర్జీ, నళిని చిదంబరం, కవిత కేసులను ఉమ్మడిగా విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 16వ తేదీన తుది వాదనలకు సిద్ధంగా ఉండాలని కోర్టు సూచించింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కవితను పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. దీంతో, ఈడీ విచారణపై కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో లిక్కర్ కేసులో తనకు ఈడీ ఇచ్చిన సమన్లు రద్దు చేయాలని పిటిషన?? దాఖలు చేశారు.

# రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

## మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ

## పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది.ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్దతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.

# ఎయిర్‌క్రాఫ్ట్ క్లీన్ చేస్తుండగా ప్రమాదం

## ఎయిర్‌ఫోర్స్ అధికారి మృతి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

హకింపేట్ లోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఓ అధికారి మృతి చెందారు. ఎయిర్ క్రాఫ్ట్ క్లీనింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఎజెక్షన్ సీట్ తలపై పడినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్రంగా గాయపడిన ఎయిర్ ఫోర్స్ అధికారి.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదం రెండు రోజుల క్రితం అంటే.. ఫిబ్రవరి 3వ తేదీన జరిగిందని అధికారులు వెల్లడించారు. చనిపోయిన ఆఫీసర్.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరి వీర్ చౌదరి గా అధికారులు తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం అధికారి భౌతికకాయాన్ని.. ఎయిర్ ఫోర్స్ అధికారులు ఉత్తరప్రదేశ్ కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్వాల్ పోలీసులు తెలిపారు.

# వేములవాడలో పెరిగిన రద్దీ

## సోమవారం కావడంతో భక్తుల రాక


**వేములవాడ,అక్షిత ప్రతినిధి :**

వేములవాడ రాజన్న ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేసి.. లఘు దర్శనానికి అనుమతిచ్చారు. స్వామివారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. ఆదివారమే వేములవాడ చేరుకున్న భక్తులు సోమవారం ఉదయాన్నే ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానం ఆచరించి ప్రత్యేక క్యూలెన్?ద్వారా స్వామివార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా మేడారం జాతర దగ్గర పడడంతో భక్తుల రద్దీ పెరిగింది. గుడి చెరువు మైదానం భక్తుల వాహనాలతో నిండిపోయింది. మేడారం వెళ్లే ముందు భక్తులు ఇక్కడికి రావడం ఆనవాయితీ కావడంతో రద్దీ పెరిగింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి వసతుల కల్పన లను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి కళాశాల స్థలం వసతుల కల్పన లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరగా ఉందని నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగినందున అప్పుడు పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రూ. 10 కోట్లతో పాత కలెక్టరేట్ కు రెన్నోవేషన్ పనులు వసతుల కల్పన చేపట్టి మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రెండో సంవత్సరం మరో వంద మంది విద్యార్థులు రానున్నట్లు వసతుల దృష్ట్యా భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా ఉందా లేదా అధికారులు పరిశీలన చేయాలన్నారు. రూ. 108 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని వాటన్నిటికి కావాల్సిన స్థలం స్థలాన్ని ఎలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్, వైద్య కళాశాల అధికారులు మాట్లాడి రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగుచున్నాయని మరొకసారి క్రొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలించి తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాల కు సంబంధించి అన్ని వివరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్ ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సి. సరిత ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు కళాశాల వివిధ విభాగాల అధికారులు డా. ఎల్. కిరణ్ కుమార్ డా. బి. బాబు రత్నాకర్ డా. రాథోడ్ వినాయక్ డా. ఎం. రాధిక డా. బి. దివ్యదర్శిని డా. డి చండిప్రియ డా. జి కరిష్మ ఆర్ఎంఓ లు డా. బి అమర్ సింగ్ డా. బి రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

## రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత

## సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్థ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్ధతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పి?పుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టి అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీనీ స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## -తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నరాల సత్యనారాయణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఫిబ్రవరి 6 చివరి తేదీ అని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.మేధావులు సమాజ గతిని మార్చే విద్యావంతులు ప్రైవేట్ స్కూళ్లలో ప్రవేట్ కాలేజీలలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఫార్మా కాలేజీలలో వివిధ ప్రవేట్ రంగాలలో పనిచేసే డిగ్రీ కి సమానమైన కోర్సులు పూర్తిచేసిన ప్రతి వ్యక్తి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని నరాల సత్యనారాయణ కోరారు.నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు నమోదు చేసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ప్రస్తుత వర్తమాన పరిస్థితులను ఆలోచిస్తూ సమాజ స్థితిగతులను మార్చే శక్తి విద్యావంతులలో మాత్రమే ఉన్నది కావున ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని నరాల సత్యనారాయణ కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా నల్లగొండ జిల్లా వరంగల్ జిల్లాలలో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి మిత్రుడు ఓటు నమోదు చేసుకోవాలని త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# నెల్లికల్లు వరదపాక వెంకటయ్య ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి.......

**అక్షిత తిరుమలగిరి (సాగర్)**



తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్లు గ్రామ వాస్తవ్యులు అయినటువంటి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకుని పక్షవాతంతో బాధపడుతున్న వరదపాక వెంకటయ్యని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, సర్పంచ్ రామచంద్రం,నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,దుబ్బ చెన్నయ్య ,ముస్తాఫ, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్,వంగాల భాస్కర్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, వాడపల్లి శ్రీను ముదిరాజ్,నితిన్, పాతనబోయిన కోటయ్య, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి,కట్టా వెంకటేష్ ,శివ, ఆవుల నరేష్, సింగం నాగరాజు, సైదులు పాల్గొన్నారు....

# రాంపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

**చేర్యాల,ఫిబ్రవరి 5 అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు జనగామ జిల్లా టిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు,సోమవారం రాంపూర్ గ్రామంలో చేర్యాల కాంగ్రెస్ మండల నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మరియు ఇందిరమ్మ కమిటీ మరియు యూత్ కమిటీ లను ఎన్నుకోవడం జరిగినది. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా రంగు తిరుపతి గౌడ, ఉపాధ్యక్షులుగా శవల చిన్న రాజయ్య, బండారం ఆంజనేయులు, చిలక భూషణం, ప్రధాన కార్యదర్శిగా రంగు రాజు, బండారి చంద్రయ్య,కార్యదర్శిగా రంగు శంకర్,కోశాధికారిగా నిమ్మ నారాయణరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షునిగా బండారి కనకయ్య, చిట్టి రవీందర్, గ్రామయూత్ అధ్యక్షునిగా కొమ్ము సురేష్, ఉపాధ్యక్షుడిగా శేవల్ల మారుతి, ప్రధాన కార్యదర్శిగా శవల స్వామి లను ఎన్నుకోగా, ఇట్టి కమిటీలకు సలహాదారులుగా రంగు రాజమౌళి, మంతెన హనుమారెడ్డి, బండారి మల్లయ్య, రంగు సత్తయ్యలను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, మంజ మల్లేశం, రంగు శంకర్ గౌడ్, కర్క సంతోష్ రెడ్డి, మరియు బందీగా రాకేష్ కృష్ణ, భూమని పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ పై కొడంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కొడంగల్, అక్షత ప్రతినిధి :**

కొడంగల్ పట్టణ కేంద్రంలోని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ పై సీఎం రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు అతనిపైన చట్టపరమైన చర్య తీసుకోవాలని కోడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కొడంగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది బాల్కన్ సుమాన్ని స్థాయి ఏది నువ్వు ఏది పిచ్చి కుక్కలా కరిచినట్టు బౌ బౌ అంటూ అరుస్తున్నావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ ప్రజలు తరమును తరిమి కొడతారు ఫస్ట్ నీ స్థాయి చూసుకొని మాట్లాడు. ఆకాశం మీద ఒమ్ము వెయ్యాలనుకుంటే నీ మీదనే వచ్చి పడుతుంది. మరలా ఇంకొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడతారు జాగ్రత్త బిడ్డ ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భువనగిరి అసెంబ్లీ ప్రభారీగా సాంబయ్య.. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి




**అక్షిత న్యూస్ మాదుగుల పల్లి, నల్గొండ :**

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య ని భువనగిరి అసెంబ్లీ ప్రబారిగా నియమితులైన సందర్భంగా జిల్లా బిజెపి కార్యాలయంలో డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చి తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంటు స్థానాలను బిజెపి కైవసం చేసుకునే విధంగా కార్యచరణను బిజెపి జాతీయ పార్టీ ముందుకు తీసుకుపోతూ తెలంగాణలో గల 119 నియోజకవర్గాలలో ప్రబారీలను నియమించడం జరిగింది ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ ప్రబారిగా పోతేపాక సాంబయ్య ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోప్రభారీలుగా నియమికమైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.అసెంబ్లీల వారిగా ప్రభరీలుగా నియమికమైన ప్రతి ఒక్కరు కూడా పార్టీ సంస్థగత నిర్మాణానికి కృషి చేస్తూ బిజెపిని బలమైన శక్తిగా ప్రజల్లోకి తీసుకుపోతూ ప్రజలతో మమేకమైతు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతే మరోసారి భారతదేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యే వరకు కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తూ ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు పోవాలని బిజెపి పార్టీ అత్యధిక పార్లమెంటు స్థానాలను తెలంగాణలో గెలుచుకునే విధంగా ప్రబారీలు కృషి చేయాలని నిరంతరం కార్యకర్తలు నాయకులను సమన్వయం చేసుకుంటూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జ్ పెరిక కొత్తపల్లి వెంకట్,చామకూరి మహేష్, ముత్యాల శంకర్ రెడ్డి, కొత్తపల్లి ప్రమోద్, గడ్డం మహేష్, నందిపాటి శ్రీకాంత్, వినోద్, శాంతి,స్వరూప్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఖమ్మంలో జాబ్ మేళా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉపాధి కల్పనా శాఖా ఆద్వర్యంలో ఈ నెల 7 న జాబ్ మేళ ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) నందు నిర్వహించబడుతుందని ఈ సదావకాశాన్ని 18 నుండి 28 సంవత్సరముల గల నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనశాఖాదికారి శ్రీ కొండపల్లి శ్రీరామ్ తెలిపారు.యాక్సిస్ బ్యాంక్ ఖమ్మం హైదరాబాద్ నందు పనిచేయుటకు బిజినెస్ డెవల్పమెంట్ ఎగ్జిక్యూటీవ్ ఆపీసర్లు మొత్తం (80) ఉద్యోగాలు ఉన్నాయిన్నారు. టెన్త్ ఇంటర్ డిగ్రీ అర్హత గల యువతీ యువకులు అవకాశం సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటా....-మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

19,20,21 వ డివిజన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు నా ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్ట పడ్డారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటాను.పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు మరియు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లు,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటులో ఉంటాము, అంతే కాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఓని భాస్కర్, పుర్కాన్ ,20 వ డివిజన్ ఇంచార్జ్ బయ్యా స్వామి, డివిజన్ అధ్యక్షులు ఉమెందేర్, అనిల్, ఇక్బాల్, బిఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్, బోట్ల స్వామి ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## ఉర్సు దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఊర్సు దర్గా ఉత్సవల సందర్భంగా ఉబేద్ బాబా, నవీద్ బాబా వారి నివాసానికి వెళ్లి మర్యాదక పూర్వకంగా కలిసి, దర్గా వెళ్లి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.. ఈ కార్యక్రమం లో కలిద్ మియా, హసీబ్ పాషా,డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మాసూద్, కార్పొరేటర్లు మారుపల్ల రవి, ఫుర?న్, ముస్లిం మైనారిటీ నాయకుడు సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కడ్తాల్ జడ్పిటిసి



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కడ్తాల్ మండలం గానుగుమార్ల తాండ గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ పురాన్ సోమవారం అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి 5000 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. కుటుంబంలో ఒక మనిషిని కోల్పోతే ఏ విధంగా ఉంటుందో ఆ బాధ స్వయానా అనుభవించిన వాడిని కావున అన్ని బాధలు తట్టుకొని నిలబడిన వాడే మనిషి అని వారి కుటుంబానికి మనోత్సర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు భీమన్ శ్రీను నాయకులు పాండు పత్తి రవి సూర్య శ్రీను రమేష్ సక్రు చందర్ రాజు మహేష్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సముచితం కాదు

### సూర్యాపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు.





**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగరుబోతు తనంతో వీధి రౌడీలా, కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల యావత్ తెలంగాణ సిగ్గుపడుతుందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల వెంకటేశ్వర్లు విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ లు మాట్లాడుతూకెసిఆర్ లేకుంటే తెలంగాణ లేదని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండేది లేదన్నారు.నేడు కోట్ల టన్నుల ధాన్యం తెలంగాణలో ఎలా పండుతుందని వారు ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలో కాలేశ్వరం రూపుదిద్దుకొని లక్షలాది ఎకరాలు సాగు అయిందనే విషయాన్ని మరవద్దని హితవు పలికారు.రైతుబంధు ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని , ఉచిత బస్సు అమలు ఆర్టీసీ పైన నెట్టివేశావని ఆరోపించారు.చేతకాకుంటే ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలి తప్పించి అనవసరంగా బీఆర్ఎస్ పై నిందలు వేయడం తగదన్నారుప్రజలు మీ నాటకాలు గమనిస్తున్నారని , కేసీఆర్ లేకుంటే పొలాలు అన్ని బీడు భూములు అయ్యేవని తెలంగాణ ప్రజలు వాపోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హామీలు 420 అని, అడ్డగోలు వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని , రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే క్యాబినెట్ కు కూడా గౌరవం లేదన్నారు.ప్రభుత్వాన్ని కూల్చుతామని కెసిఆర్ ఎప్పుడు మాట్లాడలేదని, నువ్వే భయపడి మాట్లాడుతున్నావ్ అన్నారు.నాడు అడ్డగోలు హామీలతో ప్రజలను రైతులను రెచ్చగొట్టి మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.బాధ్యతాయుత పదవిలో ఉండి వీధి రౌడీలా వ్యవహరిస్తున్న నీ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు.టీఎస్ ను టీజీగా మారుస్తాననడం, తెలంగాణ తల్లి ముఖ కవళికలు మార్చుతాను అనడంతో ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల లవకుశ, నాయకులు కక్కిరేణి నాగయ్య, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బత్తుల రమేష్, వేణు, నరేందర్, శంకర్, సయ్యద్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సైక్లింగ్ పోటీలకు దేశాయిపేట విద్యార్థులు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 29 జనవరి మేడ్చల్ జిల్లాలో జరిగిన సైక్లింగ్ పోటీల్లో మాస్ స్టార్ట్ విభాగంలో ఎన్ అరవింద్,ఎస్ మన్మిత ద్వితీయ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు వీరు 8 ఫిబ్రవరి నుండి 12 ఫిబ్రవరి వరకు జార?ండ్ రాంచీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, పీఈటి నిశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు తెలంగాణ ప్రజలు నమ్మరు**

**కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేస్తుంది**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దులు యాదవ్**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను 100 రోజులలో ఇస్తా అన్న ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది. కానీ కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలంగాణ ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దులుయాదవ్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడడం సమంజసం కాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు రోజులలో రెండు పథకాలను అమలు చేశారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకొచినా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా



ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం అంతారం గ్రామానికి చెందిన రేవతికి రూ 2,75,000, కోస్గి మండల కేంద్రానికి చెందిన లింగప్ప కు మంజూరైన రూ.3 లక్ష విలువగల నిలువసి చెప్పులను బాధిత కుటుంబ సభ్యులకు తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్య బలోపితానికి ప్రభుత్వం కృషి...

**-డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్**

**-వీరారం హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**- నూతనంగా నిర్మించిన పార్టీ గద్దెపై జెండా ఆవిష్కరణ**

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యను బలోపితం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ, విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మండలంలోని వీరారం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి బలరాం నాయక్ తో కలిసి రూ .13.50 లక్షలతో నిర్మాణం చేపట్టే సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మొదటిసారిగా గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యేను విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హై స్కూల్ హెచ్ఎం లక్ష్మి నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, చిన్నప్పటినుంచి కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. లేని క్రమంలో గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన గొర్రెలను కాస్తూ చేపలను పట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అందుకు ఉపాధ్యాయులు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హై స్కూల్ కు విలువైన రెండు ఎకరాల స్థలాన్ని అందించిన దాత డాక్టర్ కట్కూరి నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య వైద్యం బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం వేసవి ప్రారంభం అవుతున్నందున సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి చెరువుకు సాగు జనాలు నింపాలన్నారు. సమస్యలుంటే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడే సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్తులను కోరారు. పాఠశాల ప్రాంగణానికి ఏర్పాటుచేసిన క్రీడా మైదానం బోర్డును తక్షణమే తొలగించి పాఠశాల పేరు పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కొరివి మండలంలో ఏకలవ్య స్కూల్ ఏర్పాటు తన హయాంలో జరిగిందన్నారు. త్వరలో ఉపాధ్యాయుల నియామకం ఉంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ తానే పోటీ చేస్తున్నట్లు ఆదరించాలని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్మించిన పార్టీ గద్దెపై ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, దాత కట్కూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు తాజుద్దీన్, గుగులోతు రవి, గ్రామ నాయకులు బుర్ర యాదగిరి, జెట్టి రాములు, బొల్లం కొమరయ్య, భయ్య మల్సూర్, బుర్ర వెంకన్న, అజ్మీర సూర్య, దాసరి మునేష్, విజయ్, ఏర్పుల లింగయ్య, దుస్సలింగమల్లు, చింతల యాకన్న, కేలోత్ వెంకన్న, గుగుల్ సైదులు, బానోత్ హరి సింగ్, బానోత్ రామచంద్రు, అజ్మీర రమేష్, భూక్య మంగీలాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ములుగు గట్టమ్మ దేవతను దర్శించుకున్న వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మేడారం సమ్మక్క -సారలమ్మ దర్శించుకుంటున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సభ్యులతో కల్సి గట్టమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.



## ఆంగ్ల భాషపై పట్టు అభినందనీయం.

**కొండపాక అక్షిత ప్రతినిధి.**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(%జూూూ% -ఎల్ట) కొండపాక మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రామా మరియు స్పెల్ విజార్డ్ పోటీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పోటీల అనంతరం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల నోడల్ ఆఫీసర్ విఠల్ మరియు గౌరవ అతిథులుగా టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి టి యాదగిరి, తపస్ జిల్లా అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, డి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు చంద్రబాబు, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు రామస్వామి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు టీ .సతీష్, ఎల్టా జిల్లా ఉపాధ్యక్షులు కే కిరణ్మయి,మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మయూరి లు హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డ్రామా పోటీల్లో మొదటి స్థానంలో దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. కస్తూరి బాలికల పాఠశాల విభాగంలో కొండపాక కేజీబీవీ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈనెల 13వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ స్టేడియంలో నిర్వహించిన ది వ్యాంగుల జిల్లా స్థాయిక్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సకలాంగులతో సమానంగా దివ్యాంగులకు కూడా నల్గొండ లో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో అవసరమైన వృత్తులలో శిక్షణ ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు మెడికల్ కళాశాల, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దివ్యాంగులు అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆ దిశగా దివ్యాంగులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. దివ్యాంగులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా సెక్రటేరియట్ కు వచ్చి తనను కలవవచ్చని అన్నారు. గతంలో ఆ నాలుగు కుటుంబాలే బాగుపడ్డాయని, ప్రస్తుతం తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, డిఎస్ వైఓ మక్బూల్ అహ్మద్, ఆర్డీవో రవి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

**విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి**

**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన మంత్రి**

ప్రభుత్వ కళాశాలలో విద్యను బెదిరిస్తున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాల కోమటిరెడ్డి ప్రతి కళాశాల లో ఆయన పర్యటించి విద్యార్థులకు డ్యూయల్ డేస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా విద్యను భరించాలని ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.


# ఎడమకాలువ నీటి విడుదల గడువును పెంచాలి



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్ల బావుల కింద సేద్యం చేసిన వరి పంటలు పొట్ట ఈత దశలో ఉన్నాయని భూగర్భ జలాలు పడిపోవడం వలన బోర్ల బావులలో నీరులేక పంటలు ఎండిపోతున్నాయని సీపీఐయం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో ఎత్తిపోతల పథకాల పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను పశువులకు, జీవాలకు మేపుతున్న పంటలను పరిశీలించి గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వారం పదిరోజులపాటు ఎడమకాల్వ నీరుఇచ్చినట్టయితే పంటలకుతడులతో పాటు బోర్ల బావులలో నీరువృద్ధిచెంది భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి ఉంటుంద న్నారు.దీంతో పాటుగా ఇప్పటికే ఆయ కట్టు పరిధిలోని గ్రామాలలో త్రాగు నీటికి ఇబ్బంది ఏర్పడుతుందని, రైతులకు సంబంధించిన బోర్ల బావులు పూర్తిగా ఎండిపోవడంతో నీటి ఎద్దడితో సాగుచేసినవరి పంటలు ఎండి పోగా పశువులు జీవాలను మేపుకుంటునారాన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం స్పందించి వారం,పది రోజులపాటు ఎడమ కాల్వ నీరువిడుదల చేయకపోతే వేసిన వరి పంటలు ఒక్క ఎకరంకూడా చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు.ప్రభుత్వం స్పందించి వారం,పది రోజులపాటు సాగర్ ఎడమ నీటి విడుదలను పొడిగించాలని కోరారు.

# ది చెన్నై సిల్క్ష షాపింగ్ కాంప్లెక్స్ పై నుంచి దూకి మహిళ ఆత్మహత్య.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్‌పల్లి వద్ద సోమవారం ది చెన్నై సిల్క్ష షాపింగ్ కాంప్లెక్స్ పై నుంచి దూకి (50 ఏళ్ల మహిళ) ఆత్మహత్య చేసుకుంది.రమణమ్మ అనే మహిళ గత నాలుగేళ్లుగా షాపింగ్ మాల్‌లో హౌస్‌కీపర్‌గా పనిచేస్తోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండో అంతస్తులో పనిచేస్తున్న రమణమ్మ.. షాపింగ్ మాల్ పైభాగంలోకి ఎక్కి దూకి ఆత్మహత్య చేసుకుంది.కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఉచిత విద్యుత్ పొందాలంటే రేషన్ కార్డ్, ఆధార్ కార్డు లింకు చేయండి...!

ట్రాన్స్కో ఏ ఈ రాజ్ కుమార్....!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో గృహ లక్ష్మీ పథకం విద్యుత్ వినియోదారులు ఉచిత, ఇంటి (200 యూనిట్లు )విద్యుత్ పొందుటకు మీ ఇంటి వద్దకు వచ్చి మీటర్ బిల్లు ఇచ్చే వారికి మీ యొక్క రేషన్ కార్డ్,ఆధార్ కార్డు, నెంబరు తెలియజేయగలరని, బచ్చన్నపేట ఏ ఈ రాజ్ కుమార్,ఏఈ పడమటి కేశవాపూర్ నర్సింహ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకు గాను విద్యుత్ వినియోగదారులు రేపటి నుండి మీ ఇంటి వద్దకు వచ్చు మీటర్ రీడరు (బిల్లు కొట్టేవారికి) మీ యొక్క రేషన్ కార్డు (బియ్యం కార్డు) మరియు ఆధార్ కార్డులను చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలని వారు తెలిపారు.

# కౌన్సిలర్ శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణకేంద్రం 21వ వార్డ్ కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ గారి తండ్రి కర్రె కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందారు.. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం అక్కడికి చేరుకొని కొమురయ్య చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు..అనంతరం కౌన్సిలర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే పల్లా పరామర్శించి మనోధైర్యం నింపారు.

# అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

**మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం**

**కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం**

**బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,**

అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరభావం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హారీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్



రాదన్నారు. మూట ముల్లె రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్ ÷÷-లట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు.తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతతో పాలాభిషేకం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ రోజు జనగామ జిల్లా కేంద్రంలో డీసీసీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజల బ్రతుకులు మారుతాయని, నిరుద్యోగ నిర్మూలన జరుగుతుందని,రైతులకు నీటి ఎద్దడి తీరుతుందని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం తో జీవిస్తారని పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొరల చేతుల్లో పెడితే పది సంవత్సరాలు కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప తెలంగాణ ప్రజల కు ఒరిగింది ఏమీ లేదు. పైగా లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలను ప్రజల ఆస్తులను అమ్మి దివాలా తీయించినటువంటి భారాస ప్రభుత్వం చేసిన మోసాలను దివాలా కోరుతనాన్ని ప్రశ్నించి ప్రజాపాలనను నిర్మాణం చేసి ఈరోజు ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి, ఇంకా 100 రోజులకు సమయం ఉన్నప్పటికీ నాలుగు గ్యారెంటీలను అమలుచేసి తెలంగాణ ప్రజల జీవితాలలో నూతన వెలుగులు విరజింపడానికి నిరంతర కృషివలుడు అయినా తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞత తెలియజేస్తూ జనగామ నియోజకవర్గ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమానికి తన కలము ద్వారా తన గలం ద్వారా పది జిల్లాలను క్షేత్రస్థాయి నుండి గుండె గొంతుక చేసుకుని చైతన్యపరిచిన డాక్టర్ అందెశ్రీ గారి జయ జయహే తెలంగాణ గీతాన్ని అధికార గీతంగా ప్రకటించి జనగామ పోరాట బిడ్డలను కన్న ఈ ప్రాంతాన్ని మరొక్కసారి గౌరవించి నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, సర్వల నర్సింగరావు, పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,జనగామ పట్టణ కౌన్సిలర్లు వంగాల కల్యాణి,గాదేపాక రామచంద్రం, జక్కుల వేణు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,ఆలేటి సిద్దిరాములు,బడికే కిష్టస్వామి, లింగాల నర్సిరెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, కాముని జయ శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి,మోర్తాల ప్రభాకర్,రంగు రవి, పాముకుంట్ల మధు,అండాలు, ఎదునూరి యాదగిరి,కోటా నాయక్,తుపాకుల రాములు,మిద్దెపాక స్టాలిన్,మచ్చ ప్రవీణ్, సంజీవ్ రెడ్డి,గాదేపాక ప్రసాద్, గంధమల్ల కమలాకర్, గుగ్గిళ్ల శ్రీధర్,బీరు సత్యనారాయణ,వంగపల్లి శ్యామ్, పులిగిల్ల శివ,బనుక ప్రభాకర్, మారబోయిన ప్రకాశ్,నిఖిల్,అరవింద్, బక్క ప్రవర్ధన్, మున్ని బేగం,నగిల్లా సాయి, యుగేంద్ర, వెంకటేష్, పిట్టల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# ఫ్లోర్ లీడర్ ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

**రెండు నెలలు దాటినా కొలిక్కిరాని నేత ఎంపిక**

**హైదరాబాద్,**

త్వరలోనే అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖారారయ్యింది. అయినా బిజెపి తన ఫ్లోర్ లీడర్ ఎవరో తేల్చుకోలేక పోతున్నది. కొత్త ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలలు కావొస్తోంది. బీజేపీ ఇంతవరకు ఎ÷-లోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. హైదరాబాద్ పరిధిలోని గోషామహల్ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. వీరిలో నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనుభవం ఉంది. గత అసెంబ్లీ సెషన్ లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరపున ఎక్కువ సేపు మాట్లాడారు. దీంతో ఆయనకు బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన పాయల్ శంకర్ కు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. అయితే పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశారనే చర్చ ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి గానీ, పాయల్ శంకర్ కు గానీ దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే బీసీలు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలో దీనిపై విస్తృతంగా చర్చ జరిగింది. బీజేపీ నేతలు మిగతా పార్టీలకు సవాలు విసిరారు. దమ్ముంటే బీసీని సీఎం చేస్తామని ప్రకటించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించడంతో ఎ÷-లోర్ లీడర్ ఎవరన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు రెండు నెలలు పూర్తయింది. ఈ నెల 8 నుంచి బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ తరుణంలో పార్టీ తరపున గళం వినిపించేందుకు ఎ÷-లోర్ లీడర్ అవసరం. అన్ని పార్టీలు ఎ÷-లోర్ లీడర్లను ప్రకటించినా.. బీజేపీ మాత్రం ఎవరో చెప్పలేదు. రెండు మూడు రోజుల్లో ఫ్లోర్ లీడర్ న్క ÷నైల్ చేస్తారని తెలుస్తోంది. రాజకీయ అనుభవం ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇస్తే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సామాజిక వర్గానికే కట్టబెట్టినట్లవుతుందనే చర్చ ఉంది. బీసీకి ఇవ్వాలని భావిస్తే పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉంటారు. వారిలో రాజాసింగ్ కు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్నా.. తెలుగు భాష మీద పట్టులేకపోవడం, అసెంబ్లీ రూల్స్ పై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం, స్థానిక అంశాలపై గణాంకాలతో సుదీర్ఘంగా ప్రసంగించలేరనేవి ప్రతిబంధకాలుగా మారనున్నాయి. దీనికి తోడు రాజధానిలో మూడో పవర్ పాయింట్ వస్తుందనే గుబులు కమలం పెద్దలకు పట్టుకుందని సమాచారం. దీంతో ఆయనకు చెక్ పెడతారనే ప్రచారం ఉంది.

# మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట

**వారానికోసారి భార్యను**

**కలిసేందుకు అనుమతి**

**న్యూఢిల్లీ,**

మద్యం కుంభకోణం కేసులో ఏడాదిగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాకు కొంత ఉపశమనం లభించింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి కలిసేందుకు ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు సోమవారం ఆప్ నేతకు అనుమతినిచ్చింది. తన భార్యను వారానికోసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు అనుమతించాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అందుకు అంగీకరించింది. న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న దరఖాస్తుపై ఈడీకి నోటీసు జారీ చేస్తూ, మొదటి దరఖాస్తు తన రెగ్యులర్ బెయిల్ కోసం, రెండవది అనారోగ్యంతో ఉన్న భార్యను వారానికి రెండు రోజులు కలిసేందుకు కస్టడీ పెరోల్ కోసం అని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ అరెస్టు చేసింది. నిందితుడు మనీష్ సిసోడియా కార్యకలాపాల వల్ల దాదాపు రూ.622 కోట్ల కుంభకోణం జరిగిందని ఈడీ ఆరోపించింది. ఆయన ముందస్తు బెయిల్ దరఖాస్తులను హైకోర్టు, ట్రయల్ కోర్టు గత ఏడాది మే 30న తిరస్కరించాయి.

# పెట్టుబడులకు విఘాతం-అభివృద్ధికి శాపం

తెలంగాణకు సొంత రాష్ట్రమా! సొంత పాలనా!అని ఆనాడు నవ్వుకున్నవాళ్లు సైతం తలదించుకునేలా అభివృద్ధిలో దూసుకుపోయింది కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారుతెలంగాణగా మార్చడంలో కేసీఆర్ కృషికి బాసటగా యువనేత కేటీఆర్ చేసిన కృషి కారణంగా రాష్ట్రం అన్నిరంగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయం, పరిశ్రమలు జోడెడ్లుగా కేసీఆర్ముందుకు నడిపించారు. బంగారు తెలంగాణకు అత్యంత ముఖ్యమైన ఆర్థిక వనరుల నిర్మాణంలో కేటీఆర్ ఒక ప్రత్యేక వ్యూహంతో ముందుకువెళ్లారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడంలో ఆయన కృషి వెలకట్టలేనిది.తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ఎవరూ ఊహించని విధంగా ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఫార్మా, పవర్, ప్లాస్టిక్, ఇంజినీరింగ్, ఆగ్రో బేస్డ్, గ్రానైట్ స్టోన్ క్రషింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, పేపర్ ప్రింటింగ్, టెక్స్‌టైల్స్, సిమెంట్, ఏయిరోస్పేస్, సోలార్, ఆటోమొబైల్ రంగాలు వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో హైదరాబాద్‌లోనే కాకుండా, కరీంనగర్, వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ విస్తరించాయి. ఐటీ రంగంలోనూ తెలంగాణలో పెట్టుబడులు వెల్లువెత్తాయి. గూగుల్, యాపిల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్ వంటి ఐటీ కంపెనీలతోపాటు నోవార్టిస్, సేల్స్‌ఫోర్స్, వెల్స్‌స్పన్, పీఎన్‌జీ సహా అనేక ఇతర సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాయి. రాష్ట్రంలో పెట్టుబడుల వల్ల యువతకు ఉపాధి అవకాశాలు విపరీతంగా పెరిగాయి. ప్రత్యక్ష ఉద్యోగ కల్పనతోపాటు పరోక్ష ఉపాధి కల్పన కూడా సాధ్యమైంది. దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ఫలితంగా స్థూల జాతీయోత్పత్తి కూడా పెరిగింది. ప్రజల జీవనస్థాయిలో అసాధారణ మార్పులు వచ్చాయి. ప్రభుత్వానికి ఆదాయం పెరగటం వల్ల మౌలిక వసతుల కల్పన, ఇతర సామాజిక పథకాల రూపకల్పన సాధ్యమైంది.

ఆకలి కేకల గానం చేసిన తెలంగాణను దేశానికి అన్నం పెట్టే స్థాయిలో నిలబెట్టేందుకు కేసీఆర్ తనదైన మార్కుతో పరిశ్రమించారు. ఫలితంగా స్వరాష్ట్రంలో పారిశ్రామికరంగం కొత్త పుంతలు తొక్కింది. గడిచిన పదేండ్లలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, వేలాది కంపెనీల రాక చకచకా జరిగిపోయింది. లక్షలాదిగా ఉద్యోగాల సృష్టి జరిగింది. పారిశ్రామికాభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన టీఎస్ ఐ-పాస్ చట్టం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశ, విదేశాలకు చెందిన దిగ్గజ సంస్థలు తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చుకున్నాయి. రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే అప్పటి సీఎం కేసీఆర్ రాష్ట్రానికి చెందిన పారిశ్రామికవేత్తలతో సుదీర్ఘ సమావేశం ఏర్పాటుచేసి రాష్ట్రంలో పారిశ్రామికరంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పరిశ్రమల స్థాపనకు తీసుకోవాల్సిన చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. 2015లో టీఎస్ ఐ-పాస్ పేరుతో ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని అమలుచేస్తూ తెలంగాణకు కొత్తగా 23 వేల పరిశ్రమలను తీసుకువచ్చారు. కేసీఆర్ దార్శనికతకు తోడు కేటీఆర్ ప్రత్యేక చొరవతో అనేక దేశ, విదేశీ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కట్టాయి.విదేశాల్లో ఎక్కడ పారిశ్రామిక సమ్మిట్లు జరిగినా వాటికి ఏటా హాజరై పారిశ్రామికవేత్తలతో సమావేశమైన కేటీఆర్ రాష్ట్రానికి పరిశ్రమలను ఆహ్వానించేవారు. ఈ సందర్భంగా రెండు ప్రపంచ సదస్సుల్లో ప్రసంగించి తెలంగాణ రాష్ట్ర ప్రగతి,ఇక్కడి వ్యాపార అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పారు.జిల్లాల్లో ఉపాధి అవకాశాలను భారీగా సృష్టించడంతోపాటు రాష్ట్రంలో ఎగుమతులకు యోగ్యమైన, నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేయాలని బీఆర్ఎస్ సర్కారు కృత నిశ్చయంతో పనిచేసింది. ఇందుకోసం జిల్లాల్లో కొత్తగా 2023లో 70 ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ)కు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధంచేసింది. భూ సేకరణ కోసం జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపించింది. భూ సేకరణ పూర్తయిన జిల్లాల్లో దశలవారీగా ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటుచేయాలని బీఆర్ఎస్ సర్కారు నిర్ణయించింది.తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రభాగాన నిలపాలన్న సంకల్పంతో కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా పారిశ్రామిక అనుకూల విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని కారణంగా, 2023, జనవరి-జూన్ మధ్యకాలంలో దేశంలోకి మొత్తం రూ.1,66,294 కోట్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. ఇందులో జనవరి-మార్చి మధ్యలో రూ.76,361 కోట్లు, ఏప్రిల్-జూన్ మధ్యలో రూ.89,933 కోట్లు వచ్చాయి. ఈ ఆరు నెలల కాలంలో తెలంగాణకు రూ.8,655 కోట్లు రాగా, ఏపీకి కేవలం రూ.744 కోట్లు దక్కినట్లు కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడైంది. తెలంగాణకు ఏపీ కంటే పది రెట్లు ఎక్కువగా పెట్టుబడులు వచ్చాయంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూల వాతావరణం తెలంగాణలో కల్పించటమే కారణం.దేశంలో ఎక్కడాలేని విప్లవాత్మక విధానం టీఎస్ ఐపాస్. దీనిద్వారా సింగిల్ విండో పద్ధతిలో సులభతర అనుమతులు, పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో 1,43,000 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 2014-2023 మధ్య పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ద్వారా 28,500 ఎకరాల కేటాయింపు. టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామికవాడల ఏర్పాటు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి చేసిన మొత్తం పారిశ్రామికవాడలు 165. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 40 ఏండ్లలో అభివృద్ధి చేసినవి 109 మాత్రమే..జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఏదైనా ఒక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే నాలుగు ప్రధాన అంశాలపై అధ్యయనం చేస్తాయి. అవి కనెక్టివిటీ, కాస్ట్, కన్వీనియన్స్, కొలాబరేషన్. వీటినే 'ఫోర్ సీ'గా పిలుస్తారు. ఈ విధంగా చూస్తే తెలంగాణకు అన్ని రాష్ట్రాలకు మించిన అవకాశాలు దీనిలో ఉన్నాయి. సుస్థిర పాలన, నాయకత్వం, కార్మిక లభ్యత, మేధో సంపత్తి తెలంగాణ రాష్ట్రం సొంతం. తెలంగాణలో పెట్టుబడుల ప్రవాహానికి కారణం కేసీఆర్ పాలనాతీరు, దూరదృష్టి కాగా, కేటీఆర్ వ్యూహాత్మక ధోరణి సత్ఫలితాలను ఇచ్చింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణలోనే అధిక పెట్టుబడులు రావటానికి ఇక్కడి గుడ్ గవర్నెన్స్ పట్ల కంపెనీలకు, వ్యవస్థాపకులకు పెరిగిన విశ్వాసం, సానుకూల దృష్టే ముఖ్య కారణం. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో అనుమతులు లభించేంతగా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ చట్టాన్ని తీసుకువచ్చింది. పారిశ్రామిక వేత్తలకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, ముడిసరుకు లభించేలా కేసీఆర్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లుచేసింది. 24 గంటల విద్యుత్తును పరిశ్రమలకు అందజేసింది.2014కు ముందు తెలంగాణలో 12 వేల పరిశ్రమలు ఉండగా.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 23 వేలకు పైగా పరిశ్రమలు కొత్తగా వచ్చాయి. 2014కు ముందు పారిశ్రామిక రంగానికి కేటాయించిన బడ్జెట్ రూ.300 కోట్లు కాగా, 2023-24లో 5 వేల కోట్ల నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది. తెలంగాణ ఏర్పడక ముందు పరిశ్రమలకు రోజుకు సగటున 5 గంటల చొప్పున విద్యుత్తు ఇస్తుండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమలకు 24 గంటల కరెంట్ ఇచ్చింది. 2014కు ముందు పారిశ్రామికరంగంలో 6,64,000 మందికి ఉపాధి లభించగా, బీఆర్ఎస్ పాలనలో 22.50 లక్షల మందికి ఉపాధి అవకాశాలు దక్కాయి.పదేండ్ల పాటు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం శ్రమించింది. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రానికి రూ.3,30 లక్షల కోట్లు పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం నెలకొల్పిన పారిశ్రామిక అనుకూల విధానాలను కొనసాగిస్తుందా? లేదా? అని పారిశ్రామికవేత్తలు, ప్రజలు అనుమానిస్తున్నారు. ఒకవేళ పారిశ్రామిక అనుకూల విధానానికి విఘాతం కలిగిస్తే రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ఆగిపోతాయి. అదే జరిగితే రాష్ట్రాభివృద్ధికి అది పెను విఘాతంగా మారే అవకాశం ఉన్నది. నిరుద్యోగం పెరిగిపోయే అవకాశమూ ఉన్నది.

# రామ్ లల్లా- నరేంద్ర మోదీ లీలా



గత పదేండ్లుగా దేశం లోపల ఆర్థికస్థితి నాగలోకానికి (పాతాళానికి), భారతదేశ ప్రచార ప్రతిష్ఠ నాకలోకానికి (స్వర్గానికి) పరస్పర వ్యతిరేక దిశల్లో సాగుతున్నాయి. దేశంలో ఉన్నవాళ్లలో రైతుల కష్టాలు, నిరుద్యోగుల ఆవేదన, పాతాళానికి జారుతున్న విద్యారంగం, పెరుగుతున్న నేరాలు, తగ్గుతున్న స్త్రీ గౌరవం.. విద్యావంతులు, విజ్ఞానవంతుల్లో నిర్వేదాన్ని పెంచుతుంటే, విదేశాల్లో మాత్రం 'ఇండియా షైనింగ్ దిస్ ఈజ్ బికాజ్ ఆఫ్ వన్ మాన్, నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి' అని ప్రచారం. ఇదెట్లా సాధ్యం? పైన చెప్పినట్టు విదేశాల్లో గౌరవం పెరుగుతోందని సంతోషించేవాళ్లు భజన సంఘంగా ఏర్పడితే, వ్యతిరేకులు, దేశ భవిష్యత్తు గురించి ఆలోచన, నిబద్ధత ఉన్నవాళ్లు దిక్కుతోచకుండా ఉన్నారు.మేధ, ప్రజ్ఞ కలిగి దేశ భవిష్యత్తు బాగుండాలని నిజంగా తపన పడే నాయకుడు ప్రజలను ఆలోచనాపరులను చేయాలని, స్వతంత్రంగా సరైన పద్ధతిలో జీవనం సాగించే మనుషులుగా చేయాలని ప్రయత్నిస్తాడు. నియంత మాత్రం తను చెప్పిందే నమ్మేటట్టు జనాలు అమాయకులుగా, సొంత ఆలోచన లేకుండా ఉండాలని ఆశిస్తాడు.

ఎన్నోరకాల అబద్ధాలు ప్రచారం చేసి వారిని లోబరుచుకోవాలని చూస్తాడు. రెండురకాల వ్యక్తులు అతన్ని అనుసరిస్తారు. చదువు, లోకజ్ఞానం లేక అధికారంలో ఉన్నవాళ్లు చెప్పేది గుడ్డిగా నమ్మేవారు, ఆ పాలకుడి వలన లబ్ధి పొందు తూ తాము చెప్పేవి అబద్ధాలని, చేసేవి దుర్మార్గాలనీ తెలిసినా ఆ నాయకుడిని అద్భుత మానవుడిగా, ఆదర్శ పురుషుడిగా ప్రచారం చేసేవారు. ఇప్పుడు సామాన్య జనాలు అజ్ఞానంతో మోదీ గొప్పవాడని నమ్మితే, బీజేపీ కొనుక్కున్న చానెల్స్, సామాజిక మాధ్యమాలు, వాట్సప్ యూనివర్సిటీ ద్వారా ప్రచారాలు చేసేవారు ఈ కోవకు చెందుతారు. అందులో కేవ లం పాఠశాల విద్య పూర్తిచేసిన వారి దగ్గరి నుంచి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుల దాకా వేల మంది ఉన్నారు. మోదీ ఈ గ్రూపుల కోసం నెలకు కొన్ని కోట్లు ఖర్చు పెడతారని ప్రచారంలో ఉంది.

ఇక మొదటి ఎన్నికల్లో మోదీ గుజరాత్‌లో చేసిన అద్భుతాలను (?) పై గ్రూపులు తెగ ప్రచారం చేయటం వల్ల గెలిచారు. ఆ తర్వాత అబద్ధాల నినాదాలతో రెండవసారి గెలిచారు. చేసిన పనులు మాత్రం కశ్మీర్ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాఖ్ రద్దు, 40 లక్షల మరుగుదొడ్లు కట్టడం వంటివి సహాయపడ్డాయి ఆ విజయానికి. నినాదాలు దారి తప్పాయి. ప్రతీ భారతీయుడికి 15 లక్షలు ఇస్తానన్నది బూటకమైతే, 'బేటీ బచావ్, బేటీ పఢావ్' అన్నది 'భేటీ ఛిడావ్' అయిపోయింది. బీజేపీ వారు, వారి అనుయాయులు చేసిన నేరాలకు శిక్షలు లేవు. ఆఖరికి అంతర్జాతీయ పతకాలు పొందిన అమ్మాయిలు కూడా లైంగిక వేధింపులకు గురికావడం ఒక వేదన అయితే, దానికి కారకులైన వారు స్వేచ్ఛగా సమాజంలో తిరగడం దేశవాసులందరికీ అవమాన సదృశ్యమైంది. అయితే అలా అని ఎవరికీ శిక్షలు పడలేదా అంటే, పడ్డాయి. రాళ్లు విసిరారనో, ఇతర నేరాలకో ముస్లింల ఇళ్ళు బుల్డోజర్ శిక్షకు గురై, నేలమట్టమయ్యాయి. లక్షద్వీప్ దాకా వెళ్లి, కుర్చీ వేసుకొని, బీచ్‌లో కూర్చొని ఆ ప్రాంతాన్ని ఎలా తయారుచేసి మాల్దీవులను ఎలా దెబ్బకొట్టాలా? అని గంటల తరబడి ఆలోచించే సమయం ఉన్న ప్రధానమంత్రికి మణిపూర్ మారణహోమ బాధితులను ఓదార్చే తీరిక లేదు. అక్కడ స్వేచ్ఛగా నేరాలు చేస్తున్నవారిని శిక్షించే ఉద్దేశమూ లేదు. యుగ పురుషులకు రాజ్యాంగంతో పనేముంది? వారి ఉద్దేశాలు, ఆలోచనలే న్యాయం, ధర్మం. ఎప్పుడో రాసిన రాజ్యాంగమెందుకు వారికి?పదేండ్లు భారతదేశాన్ని గొప్పగా ఊహించుకొని మోదీ ఆదర్శ పురుషుడనుకున్నవారికి కొద్దిగా చిక్కులు వచ్చేటట్టున్నాయి. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నది అందరికీ, అన్నింటికీ వర్తించే సూక్తి. ఇప్పుడు అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం ఇటువంటి అత్యుత్సాహానికి బలై చివరికి హేళనకు గురవుతున్నామని శ్రీరాముడి పట్ల నిజమైన ఆరాధన, ప్రేమ, గౌరవం ఉన్నవాళ్లు భయపడుతున్నారు. ఎందుకో చూడండి.అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠ తేదీ ఈ నెల 22 అని నిర్ణయించిన దగ్గరినుంచి, మనం కలికాలంలో ఉన్నామా లేక కృతయుగానికి వెళ్లిపోయామా అని సందేహం వస్తున్నది. అక్కడ జరిగాయని మోదీ గారి ప్రచార సాధనాలు చెప్తున్న సంఘటనలు చూద్దాం!ఒకరోజు స్వయంగా హనుమంతుడు వానర రూపంలో వచ్చి అక్కడ కొందరు దుండగులు పెట్టిన బాంబు తీగలు తెంపేశాడు. అది విన్న అక్కడి జనమంతా 'జై రామభక్త హనుమాన్, జై భజరంగ బలి' అని నినాదాలు చేసి హనుమంతుడి మహిమలను కొనియాడారు.ఆ వెంటనే వేల కోతుల గుంపులు అయోధ్యకు చేరుకొని రామాలయం చుట్టూ చేరి సంతోషంతో కేరింతలు కొట్టాయి. ఆ వాతావరణం కిష్కింధవనాన్ని తలపించింది. మళ్లీ ప్రజలకు పండుగ. ఇంకో రోజు వేల కొద్దీ రాబందులు (జటాయువు వారసులు) అయోధ్య చేరుకొని రామాలయం చుట్టూ తిరగసాగాయి. అది చూసి శాస్త్రజ్ఞులు కూడా ముక్కున వేలేసుకొని రామ భక్తులైపోయారు.మరోరోజు వేలకొద్దీ నాగుపాములు అయోధ్య చేరుకొని రామాలయం చుట్టూ తిరిగాయి. ఇందులో ఆదిశేషుడు, కాళీయుడు, వాసుకి, తక్షకుడు వంటివారు ఉండొచ్చని అప్పటిదాకా భక్తి అంటే తెలియనివారు కూడా పరమభక్తులై పోయారు. ఇక ఇంకో రోజు ఎలుగుబంట్ల గుంపు అయోధ్యకు చేరి గుడిచుట్టూ విన్యాసాలు చేశాయి. వీరంతా జాంబవంతుడి వంశస్థులని అక్కడి ప్రజలంతా అనుకుంటున్నారు.ఇక అసలు మహిమ నిన్న జరిగింది. ఆలయ పనులు పూర్తిచేస్తున్న కూలీలు కొందరు రాత్రిళ్లు అక్కడే పండుకుంటున్నారు. సురేష్ అనే వ్యక్తికి గుడిముందు ఏదో చప్పుడు వినిపించి బయటికి వచ్చిచూసి అవాక్కయిపోయాడు. అక్కడ దేదీప్యమానంగా వెలుగులు చిమ్ముతూ పుష్పకవిమానం నిలబడి ఉంది. అది నెమలి ఆకారంలో ఉంది. దాని వెలుగులను చూడలేక, షాక్‌కు గురై అతను వెంటనే మూర్ఛపోయాడు. ఈ వీడియోలన్నీ యూట్యూబ్‌లో ఉన్నాయి. ఎవరైనా చూడవచ్చు. ఇవన్నీ నన్ను చాలా చిక్కుల్లో పడేశాయి. ఎందుకంటే ఓపిక లేక, అంతమంది జనాల్లోకి వెళ్తే ఇబ్బంది పడతానేమో అని నేను రాముడంటే ఎంత ఇష్టమున్నా, తర్వాత అయోధ్యకు వెళ్దామనుకున్నాను. తీరా ఈ సంఘటనలన్నీ వీడియోల్లో చూశాక 22వ తారీఖున తప్పక వెళ్దామనిపిస్తున్నది. ఎందుకంటే ఆ రోజు అంతగొప్పగా జరిగే రాముని విగ్రహ ప్రతిష్ఠాపనకు బ్రహ్మ, శివుడు, ఐరావతం ఎక్కి ఇంద్రుడు, సప్తరుషులు, ఇంకా అంగుష్ఠ మాత్రులైన వాలఖిల్యులు, ఇతర రుషి సమూహం- అందరూ వస్తే, నేను వారి దర్శనం మిస్ అవుతాను కదా, అందుకని అష్టకష్టాలు పడైనా అయోధ్యకు వెళ్లాలనుకుంటున్నాను. మీరూ ఆలోచించండి.కొందరు ఈ దేవుళ్లున్నారని నమ్మేవారున్నారు. ఇంకొందరు కొట్టిపారేసేవారున్నారు. వీరేమో అంతా నాన్సెన్స్, మీరు మూరు?లు అంటున్నారు. నిజానికి ఏది నిజమో నాకు తెలియదు కానీ, ఒక విషయం మాత్రం చాలా గట్టిగా నమ్ముతున్నాను. ఆ దేవుళ్లంతా నిజంగా ఉన్నా, అయోధ్య రామయ్యను చూడాలనుకున్నా, అక్కడ ముందువరుసలో ఉండే, రాజకీయ నాయకులను, ముఖ్యంగా బ్రిజ్‌భూషణ్ లాంటి వారిని చూసి అసలు అక్కడికి వస్తారా అని! రోజూ నేరాలు చేసే ఈ తుచ్ఛ మానవులకు తానున్నానని నిరూపించుకోవడం దేవుడికి అవసరమా? మీరేమంటారు. జై శ్రీరాం!

# సమ్మక్క - సారలమ్మ లకు మొక్కులు చెల్లించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సభ్యులతో కల్సి మేడారం సమ్మక్క - సారలమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం



ఆలయ పూజరులు, అధికారులు పోలీస్ కమిషనర్ కు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గతంలో వరంగల్ ఎస్పీ హెూదాలో జాతర బందొబస్తుపై అధికారులతో మననం చేసుకున్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## ప్రాజెక్టులను అప్పగించొద్దు

## నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్ట్ లను కేఆర్ఎంబికి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం సాయంత్రం నందిపహాడ్ చౌరస్తా వద్ద మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి రేవంత్ రెడ్డి డౌన్-డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహరెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాగుడు తప్ప మరేమి లేదు.. నోరు అదుపులో పెట్టుకో

## కోమటిరెడ్డిపై జగదీష్ రెడ్డి ఫైర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ నురాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆపితే...జనం చెప్పులతో కొడతారని మాజీ మంత్రి జి. జగదీష్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం బిఆర్ఎస్ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డికి వాగుడు తప్ప మరేమి రాదని విమర్శించారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ కెఆర్ఎంబికివ్వడ మంటే ఎపికి ఇచ్చినట్టేనన్నారు. ఇది వారి రండ తనంతోనే జరిగిందన్నారు. టీడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు సిఎంగా 7 సార్లు కృష్ణా జలాలను సాగర్ నుండి అన్యాయంగా తీసుకున్నారని ఆరోపించారు. బాబు శిష్యరికంలో రేవంత్ 420 అని, నేడు కాంగ్రెస్ లోకి వచ్చి రాటు దేలాడని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించ్చిందని పార్టీ ఓటమి చవి చూసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో తలమునకలై పార్టీని పట్టించుకోని కారణంగా ఓడి పోయామని ఆయన అన్నారు. మేము 24గంటలు విద్యుత్ ఇస్తే కాంగ్రెస్ 16 గంటలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా పెన్షన్నాలుగు వేలు కాదు 2000 కూడ నేటి వరకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపిస్తాయని, అందుకు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలువు ధ్యేయంగా అందరు కలిసి కట్టుగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహరెడ్డి, కె. భూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, అంగోతు హాతీరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేవ, చేత కాని సీఎం,మంత్రులు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ధ్వజం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు చేతకాని వారు రండాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా దుర్భాషలాడారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నందిపాడులోని టీఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ పెట్టి ఒక్క రోజు సిఎం రేవంత్, తర్వాత 3 రోజులు మంత్రులు దరఖాస్తులు, ఇప్పుడు అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆయన ఏద్దేవా చేశారు. ప్రజాదర్బార్ సిఎం రేవంత్ పారిపోయారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలు చేస్తామంటున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ను బొంద పెడ్తామని ప్రగల్బాలు పలికే రేవంత్ కాంగ్రెస్ నె బొంద పెడ్తామని ప్రశాంత్ రెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ మిత్రపక్షాలు ఇండియా చోడో చేస్తున్నారని, కాంగ్రెస్ కు 40 సీట్లు కూడ రావని బెంగాల్ సిఎం అన్నారని వ్యంగ్యంగా అన్నారు. 70 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చేసి దేశంలోనే నెంబర్ ఒన్ గా తెలంగాణ రాష్ట్రన్ని నిలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వం విజయం సాధించ్చిందని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ గెలిస్తే ప్రస్తుత ఎంపీలా సమస్యలు, కెఆర్ఎంబి సాగర్ డ్యాం అప్పగింతపై అడిగారని ఎంపిలను గెలిపిస్తే తెలంగాణ సమస్యల ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహరెడ్డి, కె. భూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు మొహ్సిన్ అలీ, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, అంగోతు హాతీరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు.. కలెక్టర్ హరి చందన







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎం ల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 4222 బ్యాలెట్ యూనిట్లు,2296 కంట్రోల యూనిట్లు, 2784 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు.. సోమవారం నుండి ఈ నెల 14 వరకు పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఎన్నికల డి.టి.విజయ్,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ పొందని వారిపై కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్

**చేర్యాల,ఫిబ్రవరి 5 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణంలో 1632 నివాసేతర ఎలక్ట్రిసిటీ కనెక్షలు ఉన్నవి, నివాసేతర కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థ విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, గతంలోనే వివిధ ప్రకటనల ద్వారా మున్సిపల్ పట్టణంలోని ప్రజలకు తెలియచేయడం జరిగిందని, సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.అయినప్పటికీ చాలా వ్యాపార సంస్థలు ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వారి వారి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ఇది తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 తద్వారా రూపొందించిన నియమాలకు విరుద్ధమని, కావున చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వ్యాపార సంస్థ విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందగలరని విజ్ఞప్తి. లేని యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని కమిషనర్ తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత

**- దీవెన ఫౌండేషన్ చైర్మన్ బూసిపాక వెంకటయ్య**

నాంపల్లి, అక్షిత న్యూస్:
మండల కేంద్రంలో మండలం స్థాయి టోర్నమెంట్ క్రికెట్ దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి 10.116 రూపాయలు నాంపల్లి టీం గెలుచుకుంది. రెండో బహుమతి 5.116 రూపాయలు చిట్టెంపాడు టీం గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య అమరవీరుల ఆశయాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ టోర్నమెంటు ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు ఎంతో ఆసక్తిగా పాల్గొని గెలుపొందారని ఇలాంటి కార్యక్రమాలు దీవెన ఫౌండేషన్ ముందు ముందు మరెన్నో చేపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్ పుదరి పురుషోత్తం కాటిక సైదులు గాలింక లింగస్వామి బుసి పాక ప్రవీణ్ పాల్గొన్నారు.



# ప్రత్యేక అధికారులు బాధ్యతతో విధులు చేపట్టాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు బాధ్యతతో తమ విధులు నిర్వహించాలని రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్ లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా అధికారులు ఎన్నికలు నిర్వహించే వరకుఅదనపు బాధ్యతలు నిర్వహించవలసి ఉన్నందున గ్రామపంచాయతీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని అన్నారు .రాబోయే ఫిబ్రవరి ,మార్చి నెలల లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున, త్రాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ట్యాంకులు,పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయాలని అన్నారు. ఎమ్మెల్యే లకు కేటాయించిన నిధుల నుంచి తాగునీటి సమస్యకు పరిష్కారానికి నిధులు కేటాయించడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు .జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తమ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి గ్రామపంచాయతీలో ఎటు వంటి నిధులు ఉన్నాయి, నిధుల లభ్యత, ఎంత ఖర్చు పెట్టారు అని పరిశీలించలని అన్నారు. గ్రామపంచాయతీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఇంటి పన్ను,లే అవుట్ అనుమతులు ,నాలా టాక్స్ సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు గ్రామ పంచాయతీ కి వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీ నిర్వహణ చేయాలని అన్నారు ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ పి ఎం విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగింది పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాలచేతి వృత్తులకు ఒక లక్ష రుణం 5 శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందని, 18 నెల్లో తిరిగి చెల్లించేవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,జడ్.పి.సి. ఈ. ఓ.ప్రేమ్ కరణ్ రెడ్డి,డి.పి. ఓ.విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

సినిమా
CINEMA

# గోవాలో నాగ్ సినిమా

అగ్ర హీరోలు నాగార్జున, ధనుష్‌లతో దర్శకుడు శేఖర్ కమ్ముల భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్న ఈ సినిమా కొద్ది రోజుల క్రితమే లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాకు సంబంధించిన తాజా షెడ్యూల్ నేటి నుంచి గోవాలో ప్రారంభంకానున్నట్లు తెలిసింది.ఇందులో నాగార్జున, ధనుష్ పాల్గొంటారని..కొన్ని ముఖ్యఘట్టాలను తెరకెక్కిస్తారని చెబుతున్నారు. తనదైన శైలి సెన్సిబుల్ ఎమోషన్స్‌తో పాటు అంతర్లీనంగా చక్కటి సందేశాన్ని కలబోసి దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని చెబుతున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, దేవిశ్రీప్రసాద్ సంగీతాన్నందిస్తున్నారు.



# అలా చేయడం కరెక్ట్ కాదు

సినిమా సెట్స్ నుంచి లీకైన ఫొటోలను షేర్ చేయడం మంచి పద్ధతి కాదని, అలా చేయడం వల్ల సినిమాపై ఆసక్తి తగ్గిపోతుందని చెప్పింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామ 'పుష్ప-2'లో అల్లు అర్జున్ సరసన నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ నుంచి హీరో అల్లు అర్జున్‌కు సంబంధించిన స్టిల్ ఒకటి బయటికొచ్చింది. ఈ విషయంపై రష్మిక అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఆమె మాట్లాడుతూ 'సినిమా కోసం కొన్ని వందల మంది కష్టపడి పనిచేస్తారు. లీకైన ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయడం ఏమాత్రం భావ్యం కాదు. 'పుష్ప-2'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించడానికి టీమ్ అంతా కృషి చేస్తున్నది' అని చెప్పింది. 'పుష్ప' చిత్రంలో రష్మిక మందన్న పోషించిన శ్రీవల్లి పాత్రకు మంచి గుర్తింపు లభించింది. ఆమెను పాన్ ఇండియా తారగా నిలిపింది. ఈ నేపథ్యంలో 'పుష్ప-2'లో రష్మిక పాత్ర ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆగస్ట్ 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రామాయణ లో కొత్త సాంకేతికత!

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న 'రామాయణ'లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యష్ కనిపించనున్నారు. ఈ ఇతిహాసం 2025 ద్వితీయార్థంలో విడుదల కానున్నది. ఈ చిత్రాన్ని ఈ నెలలో లేదా మార్చిలో కచ్చితంగా పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రామాయణం మొత్తం ప్రపంచాన్ని నితేశ్ తివారీ ఇప్పటికే నిర్మించినట్లు తెలుస్తున్నది. ఈ సినిమాతో ఫిల్మ్ మేకింగ్‌కు సంబంధించి కొత్త సాంకేతికతను పరిచయం చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనికి సంబంధించిన టెస్ట్ షూట్ రన్‌ను ఇప్పటికే అనేక సార్లు నిర్వహించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కిం చబోతున్నారు. ఈ సినిమాలో రావణుడి పాత్ర కోసం మేకర్స్ సంప్రదించినప్పుడు యష్ వెంటనే ఒప్పుకోలేదు. అభిమానులు తనను రావణ పాత్రలో చూడగలుగుతారా..? అన్న సందిగ్ధంలోనే కొన్నిరోజులు ఉండిపోయారు. వారి నుంచి స్పష్టమైన అభిప్రాయం వ్యక్తమైన తర్వాతే ఈ క్యారెక్టర్‌ను ఓకే చేశారు. యష్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'టాక్సిక్' ప్రధాన భాగంలో నిమగ్నమయ్యారు. ఇది పూర్తిచేసిన తర్వాత జూలై నెలలో 'రామాయణ' బృందంలో చేరనున్నారు.







# చూపులతో మత్తెక్కిస్తున్న నభా నటేష్

# హృదయాన్ని కదిలించే కథ

మణికందన్, శ్రీగౌరిప్రియ నటించిన తమిళ చిత్రం 'ట్రూ లవర్'. ప్రభురామ్ వ్యాస్ దర్శకుడు. ఈ సినిమాను దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 10న విడుదలకానుంది. ఆదివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మారుతి మాట్లాడుతూ 'ఓ జంట తమ ప్రేమను కాపాడుకునేందుకు ఎలాంటి సంఘర్షణను అనుభవించారనే అంశాన్ని ఈ సినిమాలో హృద్యంగా చూపించారు. దర్శకుడు అనుభవంలోంచి వచ్చిన కథ ఇది. దాదాపు ఆరేళ్లు కష్టపడి ఈ స్క్రిప్ట్ రాసుకున్నానని డైరెక్టర్ నాతో చెప్పాడు. ఇలాంటి చక్కటి ప్రేమకథను తెలుగు ప్రేక్షకులు మిస్ చేసుకోవద్దని కోరుతున్నా' అన్నారు. 'ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలను చూస్తున్నప్పుడు మేము తీసిన 'బేబి' సినిమా గుర్తుకొచ్చింది. రెండు రోజుల ముందుగానే ప్రీమియర్స్ వేస్తున్నాం. ప్రేమలో ఉన్నవాళ్లు, ప్రేమించాలనుకునే వాళ్లందరూ ఈ సినిమాను తప్పకుండా ఇష్టపడతారు' అని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకొని డబ్బింగ్ చెప్పానని హీరో మణికందన్ అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: శ్రేయాస్‌కృష్ణ, సంగీతం: సీన్ రోల్డన్, తెలుగు సంభాషణలు: మౌళి, తెలుగు రిలీజ్: మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్, రచన-దర్శకత్వం: ప్రభురామ్ వ్యాస్.



# కాంగ్రెస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావు సమావేశాన్ని విజయవంతం చేయాలి

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ.

**సిద్ధిపేట అక్షిత ప్రతినిధి.**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా మరోసారి చాటుదామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్ధిపేట పట్టణంలో సోమవారం రోజున ఈ నెల 6న నిర్వహించనున్న సభ ఏర్పాట్లను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనపల్లి హనుమంతరావు పర్యటన ఉన్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలను కోరారు. మధ్యాహ్నం బిజేఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారని ముసాబాద్ చౌరస్తా నుంచి 9వ వార్డులో



పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ వ్యవసాయ భూమి వద్ద సమావేశం ఉంటుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసేందుకు పలు సూచనలు ఇస్తూ నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారని అన్నారు. నాయకులు. కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆత్తు ఇమామ్. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ, ఎన్ఎస్యుఐ కోఆర్డినేటర్ దాసరి రాజు, గోపికృష్ణ, సాయి ప్రతాప్ పాల్గొన్నారు.

## తోపుచర్ల సమగ్రాభివృద్ధికి కృషి ..మంగ యాదయ్య



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటినుంచిపదవికాలం పూర్తిచేసుకున్నంతవరకు ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పిటిసి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో తోపుచర్ల గ్రామ పంచాయతీసమగ్రాభివృద్ధికి ప్రజలసమస్యల పరిష్కారానికి తన వంతుకృషిచేసినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య అన్నారు.మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీసర్పంచ్,పాలకవర్గం ఐదేళ్లు పదవికాలం పూర్తి చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వీడ్కోలుసన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంగ యాదయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామభివృద్ధికి కేటాయించిన సుమారు రెండు కోట్లకు పైగానిధులతోగ్రామంలో అభివృద్ధిపనులుచేపట్టినట్లుఆయన తెలిపారు.అంతేకాకుండా తన ఐదేళ్ల కాలంలో గ్రామంలో 117 మంది వివిధ కారణాలతో మృతిచెందడం జరిగిందని, వీరిలో 92 మందిమృతుల కుటంబాలకు వ్యక్తిగతంగా ప్రతి కుటుంబానికి రూ.5 వేలు చొప్పున 4లక్షల 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైనా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేసుకోలేని పరిస్థితిలోఉన్నటువంటి గ్రామంలోని 36 మందికి ఆర్థికంగా చేయూతనందించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామపంచాయితీ సర్పంచ్ గాతనకుఅవకాశంకల్పించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యంపొందిన గ్రామపంచాయతీ ప్రజలకు వార్డు సభ్యులకు,కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య , ఉపసర్పంచ్ గున్ రెడ్డిమణెమ్మ శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వార్డు సభ్యులు,కో అప్షన్ మెంబర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి లను జెడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,శాలువాలు కప్పిపూలమాలలు వేసిఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, శంకలమద్ది మధుసూదన్ రెడ్డి, నన్నెబోయిన సైదులు యాదవ్, రాచూరి యాదగిరి, మంగ జానయ్య, పాంపాటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి .. మండల అధ్యక్షునిగా గుండాల కోమరయ్య



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి.......**

హక్కులు ఆత్మగౌరం రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి %దీఎన్పూా% బలోపేతానికి సంఘం నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు సోమవారం తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో నిర్వహించిన సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తోలిత తుంగతుర్తి మండల నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షునిగా ఎన్నికైన గుండాల కొమరయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వడ్లకొండ మధురాం రెడ్డి ని జిల్లా గౌరవ సలహాదారుడుగావర్కింగ్ ప్రెసిడెంట్ గా వడ్లకొండ మధురాం రెడ్డి జిల్లా గౌరవ సలహాదారునిగా కటకం బ్రహ్మచారి లను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ఎన్నికైన కటకం బ్రహ్మచారి లకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ 76 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడే నాయకులు కరువయ్యాడే వికలాంగుల ఓట్ల తోని గద్దెనెక్కిన సకలాంగుల ప్రజాప్రతినిధులు వికలాంగుల సమస్యలపై చట్టసభలో మాట్లాడకుండా వికలాంగుల సమాజాన్ని విమర్శిస్తున్నారని విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ ఉన్న మాదిరిగానే చట్టసభల్లోను వికలాంగులకు జనాభా తమాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తేనే వికలాంగుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని చట్టసభలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటం కొనసాక్షిస్తామని తెలిపారు సంఘం జిల్లా గౌరవ సలహాదారుడు కటకం బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ సంఘం రాష్ట్ర నాయకులు షేక్ రఫ పాల్గొన్నారు.

## విద్యతో పాటు సామాజిక సేవా గుణం ఉండాలి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సేవా గుణాన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మద్దూరి సాయిశ్వరి అన్నారు. సోమవారం గడ్డిపల్లి మోడల్ కాలేజ్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమం నిర్వాహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చేసి దేశభక్తిని, సేవా గుణాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఎన్ఎస్ఎస్ ఏర్పాటైందన్నారు. విద్యార్థుల కర్తవ్యాలను గుర్తు చేస్తూ విద్యను అభ్యసించడమే కాకుండా సామాజిక సేవ ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వీరబాబు, వాలంటర్ లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- -ఇది ఆటవిక చర్య
- -మహనీయులను అగౌరపరిచేలా వ్యవహరించడం దుర్మార్గం
- -విద్వేషాలు సృష్టించేందుకే ఈ ఘటన
- -ఘటనపై సీపీ కి ఫిర్యాదు చేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం కరుణగిరి ప్రాంతంలోని రాజీవ్ స్వగృహాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి చేతిని విరగ్గొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు కోరారు.ఈ ఘటన ఆటవిక చర్యను ప్రతిబింబిస్తున్నదని అన్నారు.తెలుగు జాతి ప్రజల గుండెల్లో కొలువై ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వ%శీ%సం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో ఎన్ టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశాము.అందులో భాగంగా ఖమ్మం కరుణగిరి ప్రాంతం రాజీవ్ స్వగృహ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి చేతిని విరగ్గొట్టి దుశ్చర్య కు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ ఘటన ఎన్టీఆర్ అభిమానులను తీవ్రంగా కలచి వేసిందన్నారు.ఈ ఘటన నందమూరి అభిమానులను వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.ఇటువంటి దుశ్చర్యకు పాల్పడడం ఎంతో బాధాకరమని విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించ డం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు.ఇటువంటి దుష్టత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ గర్హిస్తున్నానని చెప్పారు.ఎన్ టీఆర్ విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేసి వికృతానందం పొందుతున్న అరాచక మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేసినంత మాత్రాన ప్రజల గుండెల నుంచి ఆ మహనీయుడిని తొలగించలేరని తెలిపారు.తెలుగు జాతి గౌరవాన్ని కాపాడి పునరుజ్జీవింప జేసిన నందమూరి తారకరామారావు మహా పురుషుడు.ఆయన విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేయడమంటే యావత్ తెలుగు జాతిని అవమానించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ ఘటన నన్ను తీవ్రంగా బాధించిందని జాతి మెచ్చిన మహనీయుల పట్ల అగౌరపరిచేలా వ్యవహరించడం దారుణమని చెప్పారు.15 వ లోక్ సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయం లో దశాబ్ద కాలం క్రితం ఖమ్మం లోని కరుణగిరి ప్రాంతం రాజీవ్ స్వగృహలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ది 01 - 07 -2012 ప్రారంభించానని, నాడు పార్లమెంటులో మహానుభావుడు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పోరాటం చేసి సఫలీకృతున్ని అయ్యానన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల అన్న నందమూరి తారక రామారావు విగ్రహాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో కరుణగిరి రాజీవ్ స్వగృహ ప్రాంతంలో ప్రారంభించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని సమాచారం తెలిసి తాను చాలా బాధ పడ్డానని చెప్పారు.ఈ విషయమై వెంటనే విచారణకు ఆదేశించి అట్టి ఘటనకు కారకులైన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ నామ సీపీ ని కోరగా వెంటనే సీరియస్ యాక్షన్ తీసికుంటానని చెప్పారు.

## రాష్ట్రంలో కులగణన జరపాలని నిర్ణయం చరిత్రాత్మకం...దుండ్ర కుమారస్వామి.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా....రాష్ట్రంలో కులగణన చేపట్టడం వంటి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం ...చరిత్రాత్మక నిర్ణయం అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన విషయంలో తీసుకున్న నిర్ణయం దేశానికి ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తో సాధ్యమని ఈ నిర్ణయంతో నిరూపితమైందన్నారు. సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని కలిసి తెలంగాణ రాష్ట్రంలో కులగణన విషయంలో తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్దపీట వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేయడం అనె విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నేత వెంకటస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ముందుకు పోవాలి- కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**



కడ్తాల్ మండలం శ్రీశైలం హైవే కి దగ్గరలో ఏర్పాటుచేసిన ఆర్ ఆరు ఆరు రవీందర్ డెకరేషన్ షాప్ ను ప్రారంభించిన జడ్పిటిసి దశరథ్ నాయక్ వీరితోపాటు కడ్తాల్ మండల సీఐ పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని పురస్కరించుకొని జడ్పిటిసి మాట్లాడుతూ. యువత వచ్చినా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని స్వయం ఉపాధిని చేసుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలి ఒక ఉద్యోగం చేస్తే ఒకరి కనుసైగల్లో పని చేయాలి కానీ తమ సొంత ఉపాధిని ఏర్పరచుకొని చేసుకునే పనిలో ఎంతో సంతోషం స్వేచ్ఛ అన్ని ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి శ్వేతాబునాథ్ నాయకులు గోపి శ్రీను బాబూలాల్ అంజి మున్నా రమేష్ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప బ్రహ్మోత్సవాలకు సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విరాళం

**చేర్యాల,ఫిబ్రవరి 5 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని బీరప్ప దేవాలయం సుమారు 50 సంవత్సరాల క్రితం నుండి శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని, గ్రామా గొల్ల కురుమ సంఘ సభ్యుల మరియు దాతల సహాయంతో ఇటీవల బీరప్ప ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.ఈ ఆలయం వద్ద శ్రీ శ్రీ చోడలమ్మా మరియు బీరప్ప కామరాతి బ్రహ్మోత్సవాలు జరుపుటకు గాను, సోమవారం సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి తన వంతు సహాయంగా 1,10,116/- రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన యాదవ కురుమ సంఘ సభ్యులు.



## చెరువుల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా)ను స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు,చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (కుంటా) లో చేపట్టాల్సిన సుందరికారణ పనులను,చేపట్టిన పనులను ఇరిగేషన్ అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,గఫుర్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, శశి, రవి, రాజా, సయ్యద్, రామచంద్ర, శ్రీను, సంగమేష్, సయ్యద్ గోవింద్, హరినాథ్ గౌడ్,ఎం.ఆర్.కె రెడ్డి,శంకర్,శ్రవణ్,భాను,శిరీష సత్తుర్,శ్రీదేవి, విజయ, కానక దుర్గ తదితరులు పాల్గొన్నారు..



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 6 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8


## మైనార్టీ గ్రామీణ వైద్యులకు అండగా ఉంటా




వార్త 8లో

# అక్షిత అక్షరం... ప్రజాదర్పణం

## ఐ అండ్ పిఆర్ కమీషనర్ హనుమంత రావు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉన్నది ఉన్నట్లు...ఉండదు కనికట్టు తరహా ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని ఐఅండ్ పిఆర్ కమీషనర్ ఎం హనుమంత రావు అన్నారు. సోమవారం ఐఅండ్ పిఆర్ కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను అక్షిత ఎడిటర్ దాస్ మాతంగితో కలిసి హనుమంత రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఅండ్ పిఆర్ కమీషనర్ ఎం హనుమంత రావు మాట్లాడుతూ ప్రజలకు... ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాయుధంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాల తన జర్నలిజం పయనంలో ముక్కుసూటిగా, ఉన్నది ఉన్నట్లుగా వార్తలు రాస్తూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అక్షిత తెలుగు జాతీయ దినపత్రికను గత పదిహేనేళ్లుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అక్షిత అక్షర శంఖారావం సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.





## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

వార్త 8లో



## ఏ స్ ఐ కిషోర్ కుమార్ కు జాతీయ కంకణ అవార్డు

వార్త 8లో



## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయితీ రాజ్, శాఖ మంత్రి సీతక్క అధికారులతో సమీక్ష




వార్త 5లో

## ఈ నెల 15న బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఈనెల 15న మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ప్రారంభించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయం ప్రారంభించిన అనంతరం నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఏ కార్యకర్తకు ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి సమిష్టి కృషి చేయాలని ఆయన కోరారు.




## శిక్షణ శిబిరంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లాలోని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఇతర అదికారులు పాల్గొన్నారు.






## ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తాం

వార్త 8లో

# అక్షిత అక్షరం.. ప్రజాహితం





## శాసన మండలి చైర్మన్ గుత్తా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక పరిడవిల్లుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఆకాంక్షించారు. సోమవారం శాసన మండలి కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశు పతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు.నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

- చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల రివ్యూ సమావేశం
- హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





నకిరేకల్ అక్షిత ప్రతినిధి

జిల్లాలోని నార్కెట్‌పల్లి మండలం, చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈనెల 14 నుండి 21 వరకు అత్యంత వైభవంగా జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల రివ్యూ మీటింగ్ లో నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవములకు తెలంగాణ రాష్ట్రం నుండి నలుమూలలుగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాలొన్ని ఈ బ్రహ్మోత్సవములను విజయం చేయాలి. గుట్ట పైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జైత్రంతండాలో వైద్య సేవలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

దామరచర్ల మండలం జైత్రంతండాలో గత కొన్ని రోజులుగా గ్రామస్థులకు వైరల్ ఫీవర్స్ తో బాధ పడుతున్నారని తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా వైద్య అధికారులను తీసుకొని తండాలో సోమవారం పర్యటించారు. వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్న గడప గడపకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్య అధికారులతో సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే గ్రామ పంచాయతీ అధికారులను తండా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. గ్రామస్థులు అందరూ జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.



# న్యాయం చేయకుంటే కలెక్టర్ ఆఫీస్ ముందే చచ్చిపోత

ఏండ్లు గడుస్తున్న పట్టించుకోని ఎం ఆర్ ఓ

దొంగ సాక్షాలు సృష్టిస్తున్న ఆర్ ఐ

లంచాల కోసమే పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు

నా భూమి నాకు ఇప్పించకుంటే కలెక్టర్ ఆఫీస్ ముందే పెట్రోల్ పోసుకొని చచ్చి పోతాను

నా చావుకు కారణం ఎం ఆర్ ఓ మరియు ఆర్ ఐ జిల్లా కలెక్టర్

అదిలాబాద్ జిల్లా బ్యూరో అక్షిత:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన నేను దుర్గం మల్లయ్య మాట్లాడుతూ నా భూమి కబ్జాక్ గురైంది నాకు ఎవరు కూడా న్యాయం చేయడం లేదు ఏజెన్సీ ఏరియాలో పట్టాలు ఉండవు కాస్టులో ఉంటాము మొగోడ్ దగడ్ శివారులోని 75/%జూజూ% ల్యాండ్ నాకు నాలుగు ఎకరాల భూమి ఉన్నది నా పేరు మీద ఉన్న భూమిని రెండు ఎకరాలు గవర్నమెంట్ కు పోయింది రెండు ఎకరాలు భూమి మిగిలి ఉంటె తాటి నగర్ గ్రామస్తులకు అందాజ 15 మందికి రెండు గుంటల చొప్పున ఇల్లులు నిర్మించుకోవడానికి దానం చేశాను భూమి అదేవిధంగా గవర్నమెంట్ స్కూలుకు నాలుగు గుంటలు డొనేషన్ చేశాను అందులోనుండి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాలుగు గుంటల భూమిని డొనేషన్ చేసినాను ఇంకా కొంత భూమి మిగిలి ఉంటే కొట్రంగి జోగాకు మరియు కొట్రంగి శంకర్కు మూడు గంటల చొప్పున ఇల్లులు నిర్మించుకోవడానికి భూమి దానం చేసినాను అందులోనుండి 15 గుంటల భూమి మిగిలి ఉంటే రాజకీయ నాయకుల అండదండలతో పలుకుబడితో కొట్రంగి జోగా కొట్రంగి శంకర్ కలిసి అ ఇద్దరూ నా భూమిని కబ్జా చేసినారు ఇదే విషయం మీద కౌటాల తహసిల్దార్ కు మరియు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్కు దరఖాస్తులు పెట్టిన కూడా న్యాయం జరగలేదు నాకు అన్యాయం జరిగినందుకు ఎస్సీ ఎస్టీ కమిషన్ హైదరాబాద్ 17..10..2022.. తేదీనాడు దరఖాస్తు పెట్టుకున్నాను అదేవిధంగా హైదరాబాద్ తెలంగాణ ఐజి పోలీస్ అధికారికి తేదీ 10..10..2022 తేదీన దరఖాస్తులు పెట్టుకున్నాను అక్కడి నుండి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్కు 20..10..2022.. తేదీనాడు లెటర్ పంపినారు కలెక్టర్ ఆదేశాల మేరకు కౌటలలో వి ధులు నిధులు నిర్వహిస్తున్న అప్పుడున్న ఆర్ఐ దేవేందర్ కొతల్ విలాస్ ఇద్దరు కలిసి వచ్చి భూమి పంచనామా చేసినారు ఊర్లో పెద్ద మనుషుల్ని పిలిచి పంచనామా చేసినారు ఊర్లో పెద్ద మనుషులు





కామ్రే బాపు రౌత్ శ్యామ్ రావు దుర్గం మారుతి ద బాబురావు రాందాస్ రత్నం దాసు దుర్గం ఈశ్వర్ చెప్పిన విధంగా పంచనామ కాపీ రాయలేదు హద్దులు కూడా రాయలేదు భూ కబ్జాదారులకు అనుకూలంగా వామూలం రాసి నా కుటుంబానికి అన్యాయం చేసినారు రెండు సంవత్సరాల నుండి ఆఫీసులో చుట్టూ తిరిగిన కూడా న్యాయం జరగడం లేదని దుర్గం మల్లయ్య బాధపడుతున్నారు వెంటనే ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ స్పందించి వాస్తవాలు తెలుసుకొని న్యాయం ఎవరి సైడ్ ఉంటే వాళ్లకు న్యాయం చేసి దేవేందర్ ని వెంటనే సస్పెండ్ చేయాలని దుర్గం మల్లయ్య డిమాండ్ చేశారు లేనిపక్షంలో తప్పుడు వాంగ్మూలం రాసిన అధికారుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైదరాబాద్ తెలంగాణ పోలీస్ డిజిపి కి కంప్లీట్ పెడతామని హెచ్చరించారు.



# పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలి

- ప్రజలందరూ సేవా భావంతో మేలుగాలి
- ఏ కష్టం వచ్చిన అందుబాటులో ఉంటా....
- ట్రస్ట్ ఏర్పాటు కి రంగం సిద్ధం...
- అక్షిత దిన పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్










**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రజలందరూ సేవా భావంతో మెలగాలని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నా డు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం లో అక్షిత దిన పత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. త్వరలోనే పలు రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించుటకు ట్రస్టు ఏర్పాటు చేసి, ఏ కష్టం వచ్చిన ప్రజలకి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా సమాచారం తెలియజేయండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లా శీను, ఎస్కే.మోహిన్, రాపోలు శ్రీకాంత్, కడారి అభి, నేరటి సామి, రాపోల్ నాగరాజు, బిఎన్.యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కడారి లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటిషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రియాంక చక్కా



**సూర్యాపేట**

పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతిపద్మ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ శిక్షణ శిబిరన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ప్రియాంక చక్కా ఐఏఎస్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రానించాలని అన్నారు అదే విదంగా ప్రతి ఒక్క మహిళా సాధికారత సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఇక్కడ ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య బ్యూటిషియన్ శిక్షకురాలు కవిత జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్ ఫైనాన్సియల్ లీటరసీ తేజస్విని %వ్ం% భవ్య పాల్గొన్నారు.

# తమకు గౌరవంలేని చోట ఉండలేనంటూ ఆవేదన

## టీఆర్ఎస్ పార్టీ వీడనున్న మాజీ మంత్రి దాస్యం ప్రణయ భాస్కర్ తనయుడు బిజేపి లో చేరే అవకాశం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. పార్టీని వీడిపోతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ పరిస్థితి కొంత గందరగోళంలో పడిపోతోంది. మొన్నటికి మొన్న తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈనెల 10న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక తాజాగా, వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్‌లో భారీ కుదుపు మొదలైంది. ఆ పార్టీకి చెందిన గ్రేటర్ వరంగల్ 60వ డివిజన్ కార్పొరేటర్, మాజీ మంత్రి, దివంగత ప్రణయ్‌భాస్కర్ తనయుడు అభినవ్ భాస్కర్ కూడా బీఆర్ఎస్‌ను వీడడం ఖాయమైపోయింది. సోమవారం హన్మకొండ రెడ్డి కాలనీలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రణయ్ అన్న ఆత్మీయల సమావేశంలో అభినవ్ భాస్కర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెప్పడంతో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కోసం తమ కుటుంబం చాలా త్యాగాలు చేసిందని, అయినా బాబాయ్ దగ్గర తమకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1998లో తన తండ్రి ప్రణయ్ భాస్కర్ మరణించిన తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో అప్పుడు పార్టీ తన తల్లిని ఎన్నికల్లో పోటీ చేయాల్సిందిగా కోరిందని, అయితే అమ్మ త్యాగం చేసి, వినయ్ భాస్కర్‌కు



అవకాశమవ్వాలని కోరిందన్నారు. 2023 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తనకు పరకాల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తానని ఆ పార్టీ పెద్దలు చెప్పినా వినలేదని, తమ కుటుంబంలో కలహాలు వస్తాయని భావించి బాబాయ్ కోసం పూర్తిస్థాయిలో పని చేశానని గుర్తు చేశారు. తన చుట్టూ ఉండే నలుగురైదుగురు వ్యక్తుల మాటలు నమ్మిన బాబయ్.. తన ఓటమికి అభినవ్ భాస్కర్ కూడా కారణమని చెప్పడం నన్ను కలిసి వేసిందన్నారు. ఆత్మగౌరవం లేని చోట తాను ఉండలేనని, త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, అభినవ్ భాస్కర్ బీజేపీలోకి వెళ్లనున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. మంగళవారం నాడు ఆయన పార్టీ పెద్దల సమక్షంలో కమలం గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. అయితే, అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఆయన బీఆర్ఎస్ వీడుతారనే ప్రచారం జోరుగా సాగింది ఇక భవిష్యత్తు కార్యాచరణ ముందున్నది.



# ఉనికి కోసం బిఆర్ఎస్ నాయకుల పాకులాట

## ముఖ్యమంత్రి గారిని విమర్శించే స్థాయి ఈ బిఆర్ఎస్ నాయకులకు లేదు

## ముఖ్యమంత్రిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

**అదిలాబాద్ అక్షిత్ బ్యూరో:-**

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి శ్రీ ఎనమల రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన తర్వాత కూడా ప్రజల ఇష్టాఇష్టాలను గమనించకుండా కేవలం తమ ఉనికి కోసం భోథ్ మండల టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి గారిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు గడచిన పది సంవత్సరాలలో ఈ తెలంగాణ రాజకీయాలలో అత్యధిక సార్లు బూతు మాటలు మాట్లాడి బూతులే తమ సాంప్రదాయంగా పరిపాలనలో కొనసాగించిన కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా మాట్లాడడం సిగ్గుచేటు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని చర్యకు ప్రతిచర్య ఉంటుందని హెచ్చరించారు త్వరలోనే గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్, బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రజా సంపద దోపిడీని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని అప్పుడు ప్రజలు ఎవరిని చీకొడతారో చూద్దామని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డల నారాయణ, షేక్ అబుద్ తదితరులు పాల్గొన్నారు.



# గాగిల్లాపూర్1వ వార్డులో పలు అభివృద్ధి పనులు.. -ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు.





**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుందిగల్ పురపాలక పరిది గాగిల్లాపూర్ 1వార్డులో జగన్ వెంచర్ లో సోమవారం.రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు మరియు స్థానిక కౌన్సిలర్ కుంటి అరుణ నాగరాజు తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణఈ సందర్భంగా.మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు మరియు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారత్ కుమార్, సీనియర్ నాయకులు మురళి యాదవ్, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మొర అశోక్, లక్ష్మణ, కోటేశ్వర్ రావు, గణేష్, జ్ఞానేశ్వర్, ఏ శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి - ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్ లో చేరిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు తేదీని ప్రభుత్వం ప్రకటించినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజును ఈనెల 12 ఫిబ్రవరి నుండి 21 వరకు చెల్లించవచ్చన్నారు. ప్రతి పేపర్ కు ?25 రూపాయల అదనపు రుసుముతో 13 ఫిబ్రవరి నుండి 27 ఫిబ్రవరి 2024 వరకుప్రతి పేపర్ కు ?50 రూపాయల అపరాధ రుసుముతో తేదీ:28-2-2024 నుండి 4 మార్చ్ 2024 వరకు గడువు కలదన్నారు.ఫీజు చెల్లించు విధానం తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్సైట్ ,మీ సేవా కేంద్రం లేదా టీఎస్ ఆన్లైన్ నుండి కానీ పరీక్ష ఫీజు చెల్లించవచ్చువిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు సహాయ సమన్వయకర్త 9160 389 007 ను సంప్రదించాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి..జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయనఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలోజనగాం జిల్లా, చిల్పూరు (రెవెన్యూ మండలం) గ్రామానికి చెందిన మూల సంపత్ వ్యవసాయ శాఖకు సంబంధించి పంట నష్ట పరిహారం కోరుటకు దరఖాస్తు చేసుకున్నారు.జనగాం జిల్లా, లింగాల ఘనపురం మండలం, వనపర్తి గ్రామానికి చెందిన మేకల ప్రశాంత్ జనగామ రెవెన్యూ శాఖకు సంబంధించి వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసియున్నారు. జనగాం జిల్లా, కొడకండ్ల మండలం, రామవరం గ్రామానికి చెందిన విజయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకానికి డీఆర్డీవోకు సంబంధించి డ్రిప్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు. జనగామ జిల్లా, కొడకండ్ల మండలం, మొండ్రాయి గ్రామం, గిర్నితండాకు చెందిన సూరజ్ నాయక్ ఘనపూర్ రెవెన్యూ శాఖకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకంలో భూమి పట్టా చేయుట కొరకు వినతిపత్రం అంద చేశారు, జనగాం జిల్లా, లింగాల ఘనపురం మండలం, నవాబుపేట గ్రామానికి చెందిన రాధాబాయి రెవెన్యూ శాఖకు సంబంధించి జై చొక్కారావు ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్ నిర్మాణంలో ఇల్లు ముంపునకు గురవడంతో నష్ట పరిహారం ఇప్పించుటకు అర్జీ చేశారు,ఇలా తదితర సమస్యలపై ఈరోజు (65) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ ప్రజావాణిలో జనగామ ఆర్డిఓ మురళీ కృష్ణ, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యస్కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, డీపీవో రంగాచారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# సాయి కుమార్ గౌడ్ ను సన్మానించిన గ్రామ యువకులు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్న అంటూ ముందుకు వచ్చి వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకుని వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను గ్రామానికి చెందిన యువకులు రామన్నపేట మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లా శీను, ఎస్కే.మోహిన్, రాపోలు శ్రీకాంత్, కడారి అభి, నేరటి స్వామి, రాపోల్ నాగరాజు, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కడారి లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకం దరఖాస్తులకు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన బ్యానర్ లను బ్యాంకుల్లో, పథకానికి ధరఖాస్తు చేసుకునే కామన్ సర్వీస్ సెంటర్ లలో ఏర్పాటు చేయాలన్నారు జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య సోమవారం నాడు,కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ తో కలిసి పి. యం. విశ్వకర్మ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి (18 ) కులవృత్తుల పనులు చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. వాటిలో వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీలు, తాళాల మరమ్మతులు చేసేవారు, బీట కమ్మరి, అవసలి వారు, కుమ్మరి, మేదరి, ఉప్పరి, ఎరుకలి వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీ, బెస్తవారు ఈ పథకానికి అర్హులు. ఈ పథకంతో గుర్తింపు కార్డు, ధృవీకరణ పత్రం ఇవ్వబడుతుంది. అలాగే 15,000 రూపాయల టూల్ కిట్ ను ప్రోత్సాహకంగా అందిస్తారు. ఆయా వృత్తుల పనిముట్ల కోసం ఈ పథకంతో ప్రోత్సాహకం లభిస్తుందని ఆయన చెప్పారు. ఈ పథకంతో కళా నైపుణ్యం పెంపొందుతుంది. వడ్డీ రాయితీ రుణ సదుపాయంతో వ్యాపార అవకాశాలు పెంపొందుతాయి. అభ్యర్థులురిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ రుణాలు ఉండకూడదు. అయితే ముద్ర, స్వనిధి పథకాల లబ్దిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే పరిమితం. ప్రభుత్వ సర్వీసు లో ఉన్న వ్యక్తికి/కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు, కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఈ పథకంను వినియోగించు కోవాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, డీపీవో రంగచారి, సీపీవో ఇస్మాయిల్, డీఆర్డీఓ మొగులప్ప, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు .



# మల్లా రెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు వ్యవస్థాపక చైర్మన్ మల్లా రెడ్డి





**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

మల్లా రెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ తన అత్యాధునిక క్యాథెటరైజేషన్ లాబొరేటరీ క్యాథ్ ల్యాబ్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించిరు ఇది సంస్థ యొక్క అధునాతన వైద్య సదుపాయాలకు మరొక అద్భుతమైన కొనసాగింపు అనీ ప్రారంభోత్సవ వేడుకలో దాని వ్యవస్థాపక చైర్మన్ మల్లా రెడ్డి, చైర్మన్ డాక్టర్ భద్రా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతి రెడ్డి జాతీయ ఒలింపిక్ షూటర్ మరియు అర్జున అవార్డు గ్రహీత 2023 ఈషా సింగ్ వంటి విశిష్టమైన వ్యక్తుల తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అత్యాధునిక సాంకేతికతను కలిగిన కొత్త క్యాథ్ ల్యాబ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అసమానమైనదనీ. అనేక అధునాతన సాంకేతికతలను నిర్వహించడానికి అమర్చబడిన ఈ సదుపాయం రోగులకు 3డి రొటేషనల్ యాంజియోగ్రఫీ ఫర్ పెర్క్యుటేనియస్ ఇంటర్వెన్షన్స్3డి ఆర్ ఏ ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ ఓ సి టి డైనమిక్ కరోనరీ రోడ్‌మ్యాప్ బి సి ఆర్ 3డి వెసెల్ పునర్నిర్మాణం, స్మార్ట్ వంటి సమగ్ర సేవలకు యాక్సెస్‌ను అందిస్తుందనీ సిటి యాంజియో మరియు మరెన్నోఇతర పరీక్ష లకు వినియోగపడుతుందనీమల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో నాణ్యమైన పేషెంట్ కేర్ డెలివరీలో ఎలాంటి తిరుగులేదని ప్రతిజ్ఞ చేసారు . ఈ అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టడమే ఇందుకు నిదర్శమని ఆరోగ్య సంరక్షణలో శ్రేష్ఠతకు అచంచలమైన నిబద్ధత మరియు అందుబాటులో ఉన్న అత్యంత అధునాతన పరికరాల సహాయంతో రోగులకు సత్వర మరియు ఖచ్చితమైన సంరక్షణ అందేలా వీరు కృషిచేస్తున్నారు

అత్యాధునిక సౌకర్యాలతో పాటు, రోగులు దాని అన్ని సదుపాయాలు కలిగిన వార్డులు, విభిన్న బడ్జెట్‌లను అందించే సౌకర్యవంతమైన గదులు మరియు నిపుణులైన వైద్యులు పని చేసే ప్రత్యేక ఐ సి యు ల నుండి ప్రయోజనం పొందుతారనీ. ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రి అత్యవసర సమయాల్లో త్వరితగతిన అందుబాటులో ఉండేలా చూస్తుందనీ, ప్రతి డిపార్ట్‌మెంట్ వేగవంతమైన ప్రతిస్పందనకు ప్రాధాన్యతనిస్తుందనీ

క్యాథ్ ల్యాబ్‌లో అందించబడే వాటితో సహా సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉన్న అధునాతన వైద్య సంరక్షణను అందించడంలో ఆసుపత్రి ప్రసిద్ది చెందిందనీ నాణ్యత నైపుణ్యం విషయంలో రాజీపడకుండా అందుబాటు ధరల్లో సేవలను అందిస్తున్నామని సంవత్సరానికి సగటున 5039 క్యాథ్ ల్యాబ్ విధానాలు మొత్తం 22,624.పి టి సి ఏ లతో, మల్లా రెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 2010 నుండి ఆరోగ్య సంరక్షణలో శ్రేష్ఠతకు దారితీసిందనీ ఇప్పటి వరకు మొత్తం 68,681 క్యాథ్ ల్యాబ్ విధానాలతో అజేయంగా ముందుకు సాగుతోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు...

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయితీ రాజ్, శాఖ మంత్రి సీతక్క అధికారులతో సమీక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:**

భారతదేశంలోనే కుంభమేళా తర్వాత అతి పెద్ద జాతర అయిన మేడారం జాతర ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చాలా ప్రతిష్టాత్మకంగా జరపబడుతుంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జాతరకు విచ్చేయుచున్న భక్తులను చేర వేయడంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు అయిన వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలలు మరియు హైదరాబాద్ మొదలగు 51 ప్రదేశాల ద్వారా రానున్న భక్తులను చేరవేయుటకు ప్రత్యేక జాతర క్యాంపుల ను నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మన రాష్ట్రం నుండి కాకుండా పొరుగు రాష్ట్రాలు అయిన ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దీవెనలు పొందుతారు. ఈ జాతర ఏర్పాట్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు 2 కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేసినది. గత మేడారం జాతరలో కోవిడ్ ప్రభావం వలన సుమారు 10,82,332 మంది ప్రయాణికులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో ప్రయాణించిగా 2020లో సుమారు 19 లక్షల మంది ప్రయాణించినారు. ఈ సంవత్సరము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. దీనివలన ఈ సంవత్సరం మహిళా ప్రయాణికులు గత జాతరతో పోలిస్తే 50% పెరుగుదల ఉంటుందని అంచనా తో ఈ జాతరకు తదనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచి ఏర్పాట్లు చేసింది. 2020 సంవత్సరంలో 3382 బస్సులు నడపగా, ఈ సంవత్సరం సుమారు 50 లక్షల మంది ప్రయాణికులు హాజరవుతారని అంచనా తో 6000 ప్రత్యేక బస్సులను నడుపుటకు నిర్ణయించ పడినది ఇట్టి ప్రత్యేక బస్సులు ఫిబ్రవరి 18 వ తారీకు నుండి 25 తారీకు వరకు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల నుండి నడుపబడతాయి. మేడారంలో పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పుడున్న 40 ఎకరాల స్థలానికి అదనంగా 15 ఎకరాల స్థలం ఏర్పాటుచేసి అదనంగా 8 క్యూ లైన్ ల నిర్మాణం తో మొత్తం 47 క్యూ లైన్ లతో ప్రయాణీకులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇదే కాకుండా 4 వివిధ ప్రదేశాలలో మేడారం తాడ్వాయి మధ్యలో 30 ఎకరాల స్థలంలో 2000 బస్సులు పార్కింగ్ చేయుటకు అనువుగా స్థలాలు ఎంపిక చేయబడినది. ప్రయాణికుల టిక్కెట్ ఇష్యూయింగ్ కొరకు తాడ్వాయి లో ఏడు ఎకరాల స్థలంలో ప్రత్యేక టికెట్ ఇష్యూయింగ్ కేంద్రం ఏర్పాటు చేయబడినది. ప్రయాణికుల సౌకర్యార్థం క్యూలైన్ల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, సర్వేలెన్సు కెమెరాలు, వినోదం కొరకు ఎల్సిడి స్క్రీన్లు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయబడినది. ఇదే కాకుండా మేడారంలో వివిద జిల్లాల వారీగా బస్సుల పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాలలో పార్కింగ్ ఏర్పాటు చేయబడినది. 47 క్యూలైన్లతో వివిధ ప్రాంతాలకు బస్సుల ఏర్పాటు.లి నార్లాపూర్ చింతల్ నుండి మేడారం కు ఉచిత బస్సుల సౌకర్యము. సత్వర ప్రయాణానికి ఎక్కడ ఆగకుండా 12 స్పెషల్ చేజింగ్ వాహనాలతో ఆధికారులతో ప్రత్యేక టీములు ఏర్పాటు. బస్సుల మెకానికల్ నిర్వహణ కు మేడారం, పస్రా మరియు గట్టమ్మా పాయింట్ల వద్ద ప్రత్యేక మెకానికల్ శిబిరాల ఏర్పాటు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనటకై ప్రత్యేక క్రేన్లు మరియు ట్రాక్టర్లూ ఏర్పాటు చేయబడినది.్నసిబ్బంది కొరకు మేడారం మరియు తాడ్వాయి లో సబ్సిడీ రేట్లతో క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయబడినది. సిబ్బంది విశ్రాంతి కొరకు తాత్కాలిక విశ్రాంతి గదుల ఏర్పాటు చేయబడినది.

# ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

## గ్రామస్థాయిలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, పన్నుల వసూలకు ప్రత్యేక చర్యలు

## గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ఓరీఎంటేషన్ ప్రోగ్రాం

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, సర్పంచులకు ఉన్న అన్ని అధికారాలు, బాధ్యతలు ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఉంటాయని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్ ఐఏఎస్, రోహిత్ సింగ్ లతో కలిసి ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఓరిఎంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొత్తగా వచ్చిన గ్రామ పంచాయితీ రాజ్ యాక్ట్ లోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఇందులో భాగంగా...పారిశుద్ధ్యం నిర్వహణగ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలి. వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లపై చెత్తను తొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు. తాగునీరు అందించటంమిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలి. ఎన్ని ఇళ్లకు ఎన్ని లీటర్ల నీరు అందించేది రిజిస్టర్ చేయాలన్నారు. ఎంపీఓ, ఎంపీడీఓలకు అవగాహన కల్పించాలన్నారు.



పరిశుభ్రతతో ఆరోగ్యం

గ్రామాల్లో అనారోగ్యం బారిన పడకుండా తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలన్నారు. బోరు బావులు, మురికి కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాడుబడ్డ బంగ్లాలను తొలగించాలన్నారు.

పన్నుల వసూలు

ఇళ్లు, నల్లా పన్నులను క్రమం తప్పకుండా సమయానికి వసూలు చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధి లో భాగస్వామ్యం చేయాలన్నారు.

బడ్జెట్ లో 10 శాతం పచ్చదనానికి కేటాయించాలన్నారు. ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం



గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ లు 2 గుంతల లోతు ఉండాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్, కార్యాలయం, పాఠశాలలు, కళాశాలలకు కమ్యూనిటీ ట్యాంక్ లను నిర్మించాలన్నారు. ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా 7న గ్రామ సభ నిర్వహించాలన్నారు. 15న గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ఉన్న ఏదైనా సమస్య పై అవగాహన, చర్చ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, ఆర్డీఓలు మురళీ కృష్ణ, రామ్మూర్తి, డీఆర్డీవో మొగులప్పా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అరికెపూడి గాంధీ శాలవతో సన్మానించి,అభినదించినలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన కార్పొరేటర్ దృష్టికి గాని, తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు ఎం. విఠల్, ప్రధాన కార్యదర్శి బి. విఠల్, కోశాధికారి వీరేశం మరియు ఎల్లంనాయుడు, నర్సింహులు, ఎర్రన్న,రాము, టైల్స్ శ్రీను,కాశిమ్ యాదవ్,మల్లేష్ యాదవ్,జోగరావు,లోహిత్,అప్పారావు,పరమేష్ గౌడ్,తిమ్మప్ప, రాంచందర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల మొదటి దశ తనిఖీ ( ఫస్ట్ లెవెల్ చెకింగ్) నిర్వహణను పారదర్శకంగా నిర్వహణ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంల గోదాముల వద్ద ఏర్పాటుచేసిన కేంద్రంలో జరుగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ నిర్వహణను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మొదటి దశ తనిఖీ నిర్వహణ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశ తనిఖీ ప్రక్రియలో ఈవీఎంలకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ యంత్రాల పనితీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవీయంల మొదటి దశ తనిఖీ నిర్వహణ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వి.వి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ ఎల్ సి లో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, హనుమకొండ ఆర్డీవో రమేష్, తహాశీల్దార్లు నాగరాజు, బావ్ సింగ్, జ్యోతి వరలక్ష్మి దేవి, జగన్మోహన్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసిల్దార్లు సంతోష్, విఠలేశ్వర్, శ్యామ్, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కుసుమ శ్యామ్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, మణి తదితరులతో పాటు ఈసీఐఎల్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ శివకుమార్ చేసిన వ్యాఖ్యలకు దీటుగా సమాధానం చెప్పిన కాంగ్రెస్ నాయకులు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 5**

ఘట్కేసర్ మండల్ ప్రతాప్ సింగారం లొ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వాళ్ళు మాట్లాడుతూ ప్రతిదానికి సుధీర్ రెడ్డి పైన బురద జల్లడం అనుచితమైన వ్యాఖ్యలు చేయడం తగదని ఘాటుగా హెచ్చరించారు మొన్నటి వరకు ఎక్కడ తిరిగారు ప్రజలందరికీ తెలుసు అని మీలో మీలో మీకే లావాదేవీలు విషయంలో ఫిర్యాదులు చేసుకొని సుధీర్ రెడ్డి పేరు బయట పెట్టడం మంచిది కాదని అన్నారు పలువురు మాట్లాడుతూ మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఎంతకైనా రెడీ అని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నత్తి కృష్ణ, బైనగళ్ల విజయకుమార్, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్, బద్దం కుమార్, బేరంగుల బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ అబేదాబేగం,గోపు మల్లేష్,శశికళ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ క్వాలిటీ ఏసోరెన్స్ స్టాండింగ్ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ఆయుష్మాన్ మందిర్ బస్తీ దవఖానలో నేషనల్ క్వాలిటీ ఏసోరెన్స్ స్టాండింగ్ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సెంట్రల్ టీం డాక్టర్ రాజ్యలక్ష్మి గారు మరియు డాక్టర్ శ్వేతా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సెంట్రల్ టీం డాక్టర్ తో హాస్పిటల్లో ఏ విధంగా పేషెంట్లకు వైద్యం అందిస్తున్నారు,రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు వారికి వైద్యం సరిగ్గా అందుతుందా అనే అంశంపై మరియు పేషంట్లకు బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసేటప్పుడు సరైన ప్రక్రియ ఉపయోగిస్తున్నరా లేదా అని ప్రక్రియను, హాస్పిటల్లో ఇస్తున్న టాబ్లెట్స్ పేషంట్లకు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని వాటి రియాక్షన్ ఎలా ఉందని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంల పి ఓ డి టి డాక్టర్ అనిత, డాక్టర్ ధరణి కుమార్ డాక్టర్ సత్య ప్రకాష్, డాక్టర్ ఈ రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ఆయుష్మాన్ మందిర్ బస్తీ దవఖానలో నేషనల్ క్వాలిటీ ఏసోరెన్స్ స్టాండింగ్ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సెంట్రల్ టీం డాక్టర్ రాజ్యలక్ష్మి మరియు డాక్టర్ శ్వేతా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సెంట్రల్ టీం డాక్టర్ తో హాస్పిటల్లో ఏ విధంగా పేషెంట్లకు వైద్యం అందిస్తున్నారు,రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు వారికి వైద్యం సరిగ్గా అందుతుందా అనే అంశంపై మరియు పేషంట్లకు బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసేటప్పుడు సరైన ప్రక్రియ ఉపయోగిస్తున్నరా లేదా అని ప్రక్రియను, హాస్పిటల్లో ఇస్తున్న టాబ్లెట్స్ పేషంట్లకు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని వాటి రియాక్షన్ ఎలా ఉందని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంల పి ఓ డి టి డాక్టర్ వినోద్, డాక్టర్ ధరణి కుమార్ డాక్టర్ సత్య ప్రకాష్ డాక్టర్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు. మనీషా, ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ రూపురేఖలు మార్చే విధంగా కోదండ రామాలయం

**అయోధ్య రామాలయానికి దీటుగా**

**కోదాడ కోదండ రామాలయం**

**కోదండ రామాలయంలో దేవతా విగ్రహాల పున ప్రతిష్ట కార్యక్రమాలు.**

**అంగరంగ వైభవంగా వేద పండితులచే ఆలయ ప్రారంభోత్సవం**

**దేవాలయ ప్రారంభోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలి**

**ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా**

**కోదాడ అక్షిత ప్రతినిధి**







అయోధ్య బాల రాముడు మళ్లీ కోదాడలో వెలిసే విధంగా కోదండ రామాలయం నిర్మాణం చేపట్టినట్టు గుడి ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా తెలిపారు ఈరోజు ఎన్నారై కంఫర్ట్ లో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూఏడు దశాబ్దాల క్రితం పట్టణంలో నిర్మితమైన శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయం కొంత శిథిలావస్థకు చేరుకున్నందున దేవతా విగ్రహాల పునః ప్రతిష్టకై సంకల్పంతో 2019లో శంకుస్థాపన చేసి గుడి నిర్మాణము పూర్తికావడంతో మార్చి 20న ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా తెలిపారు సోమవారం స్థానిక ఎన్ఆర్ కంఫర్ట్ లో ప్రతిష్టా కార్యక్రమాల పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రతిష్టా మహోత్సవాల నిర్వాహకులు బ్రహ్మశ్రీ బుర్ర వాసుదేవాచార్యులు కార్యక్రమ వివరాలను తెలిపారు

వచ్చేనెల 16శనివారం ఉదయం 8:30 ని" బాల ఆలయం నుండి నాగు బండి రామ్మూర్తి నగర్ లో గల యాగశాల వరకు శోభాయాత్ర,.. సాయంత్రం నాలుగు గంటల నుండి పూజా కార్యక్రమంలు. 17 .03 .24 ఆదివారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషములకు జలబిందెల గ్రామోత్సవము జలాధివాసము,సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమాలు... 18. 03 .24 సోమవారం ఉదయం 9 గంటలకు దేవతామూర్తుల ఊరేగింపు,.సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమములు. 19.03.24 మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రభూత బలిప్రధానం.20.03 .2024 బుధవారం ఉదయం 10.02నిమిషములకు ప్రతిష్ట కార్యక్రమం, మరియు భూరి అన్న సంతర్పణ,సాయంత్రం 6:30కు శాంతి కళ్యాణ మహోత్సవము జరుగును కావున భక్తులందరూ పాల్గొనగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట మహోత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు పైడిమర్రి నారాయణరావు పందిరి సత్యనారాయణ ఇరుకుల్ల చెన్నకేశవరావు వెంపటి మధుసూదన్ కొత్తూరు శ్రీనివాసరావు చల్లా నరసింహారావు దేవరశెట్టి బ్రహ్మం లు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్.**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినిలు కోడి భవ్య వైష్ణవిల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలను వెలికితీయాలన్నారు. కౌన్సిలింగ్ పేరుతో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన పిఇటి,వార్డెన్, హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్న ఆటో డ్రైవర్ మరియు హాస్టల్ సిబ్బందిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ పరామర్శించకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబ లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ ఇబ్బందులపై ప్రత్యేక చర్యలు తీసుకున్న కేపిహెచ్బి కాలనీ పోలీసులు..

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కుకట్ పల్లి నియోజకవర్గంలోని కేపిహెచ్ బీ కాలనీ సమీపంలో గల తాసిల్దార్ ఆఫీస్ లైన్ లో ఎక్కువగా ఉన్న రోడ్డును కేపిహెచ్బి కాలనీ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చేశారు. ఇక్కడి రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పూల బండ్లు కూరగాయల బండ్ల వారితో మాట్లాడి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండడం కోసము రోడ్డుకు ఇరువైపులా నాలుగు ఫీట్లు వెనకకు జరిపి వచ్చి పోయే వారికి ఇబ్బంది లేకుండా చేశారు. కేపీహెచ్బీ కాలనీ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందులు కలుగాకుండా చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్**

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి......**

గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రికి సోమవారం ఎమ్మెల్యే మందుల సామెల్ భూమి పూజ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన నాకు పేదల ఆరోగ్య సమస్యలు తెలుసని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నాకు మంచి మిత్రుడని ఆయనతో కొట్లాడి మరిన్ని నిధులు తీసుకొచ్చి ఈ ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో నిర్మించి ఈ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ పథకాల పుట్టినిల్లని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు. ఇప్పుడున్న 30 పడకల ఆసుపత్రికి అడిషనల్ గా 70 పడకలతో మొత్తం 100 పడకల ఆసుపత్రి మూడంతస్తుల భవనంలో అత్యధిక సదుపాయాలతో నిర్మించనున్నారన్నారు.మారుమూ ల ప్రాంతమైన తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి పూర్తయితే ఇక్కడి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా దొరుకుతాయని అన్నారు. ఇక్కడ ఆసుపత్రి నిర్మించడం వల్ల పక్క మండలాల తో పాటు పక్క జిల్లాలోని ప్రజలు వచ్చి ఇక్కడి వైద్య సేవలు పొందనున్నారని తెలిపారు. ఎక్కడ రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీర్లకు సూచించారు. అదేవిధంగా తుంగతుర్తి బైపాస్ నుండి మానాపురం వరకు డబల్ రోడ్డు మంజూరు అయిందని తద్వారా రవాణా సౌకర్యం పెరగడంతో తుంగతుర్తి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏదేమైనా గత ప్రభుత్వం శిలాఫలకం వేస్తే ఈ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే నా చేతులతో ఈ భూమి పూజ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా నాయకుడు రేతినేని శ్రీనివాస్ రావు, వైద్యాధికారి కోటాచలం, డి సి ఎస్ హెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్,ఈ ఈ అజీజ్,మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, నాగం సుధాకర్ రెడ్డి, దొంగరి గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి మంజుల మాన్సింగ్ నాయక్, మద్దెల బిక్షం గౌడ్ , పోలేపాక రామచందర్, పన్నాలమల్లారెడ్డి, కట్ట మల్లారెడ్డి, శ్రీకాంత్ ఎల్లయ్య, నాగన్న మడ్డి కృష్ణమూర్తి,ఓరుగంటి సత్యనారాయణ తొ పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి
### కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి
### (కాడ )వెంకట్ రెడ్డి

**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ జగదీశ్వర్రెడ్డి కోడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి తో పాటు కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి. ఎంపీపీ ముద్దాప్ప దేశ్ముఖ.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉషారాణి. పి ఏ సి సి చైర్మన్ శివకుమార్. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కృష్ణంరాజు. కౌన్సిలర్ రమేష్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏ స్ ఐ కిషోర్ కుమార్ కు జాతీయ కంకణ అవార్డు

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

రితిక ఫౌండేషన్ జాతీయ కంకణా మహోత్సవం 2024 అవార్డును జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పల్లెకిషోర్ కుమార్ అందుకున్నారు ఆదివారం హైదరాబాద్ లో ఏ ఎస్ పి తేజావత్ రామదాస్ అందజేశారు ఈసందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ తబలా వాయిద్యం కళాకారుడిగా సింగర్ గా గుర్తించి తనకు ఈ అవార్డు కు ఎంపిక చేశారన్నారు ఈ కార్యక్రమంలో నిర్మాతము ముసాలి ఖాన్ సుబ్రహ్మణ్యం. కటకం భాస్కర్ గుప్త పాల్గొన్నారు.

# డి.పోచంపల్లి 9వ వార్డులో పలు అభివృద్ధి పనులనులు ప్రారంభం.

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరది డి.పోచంపల్లి 9వ వార్డులోని సాయి బాబా, మాధవ్ రావు గాయత్రి నగర్ లో సోమవారం. రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు రూ.50లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు మరియు స్థానిక కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణఈ సందర్భంగా.మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనర్ కే.సత్యనారాయణ, కౌన్సిలర్లు సాయి యాదవ్, భారత్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తుర్ మల్లేష్ ముదిరాజ్, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ గ్రామీణ వైద్యులకు అండగా ఉంటా

### -రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



గ్రామాలలో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న మైనార్టీ గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారం తన బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.సోమవారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం పదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు హసన్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల ప్రసంగిస్తూ గ్రామాలలో మంచి పేరు సంపాదించుకుంటున్న మైనార్టీ గ్రామీణ వైద్యులు తన గెలుపుకూ చేసిన సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్లు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలకు అద్దం పడుతున్నాయన్నారు.వృత్తికి సంబంధించిన సమస్యలు గ్రామీణ వైద్యుల కార్యాలయాలకు స్థలాలు అంశంపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.భవిష్యత్తు అవసరాలకు సంఘాలకు సంఘ భవనాల అవసరం ఉంటుందని ఒక రోజు ముందు హైదరాబాదుకు వస్తే సమస్యలు కొన్ని ఇతర మంత్రులకు చెందినవని వాటిని అయా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు.తన పర్యటనలో మహాసభ కార్యక్రమం లేదని వెళుతూ మార్గమధ్యలో సభకు వచ్చానన్నారు.తన గెలుపులో భాగస్వాములైన మైనార్టీ గ్రామీణ వైద్యుల కు ఈ సందర్భంగా తన కృతజ్ఞతలు తెలిపారు.తొలుత ఆయన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ మాట్లాడుతూ తమ సంఘం ప్రధానంగా మైనార్టీ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని ఇదే సమయంలో సంఘం బలోపేతం మే లక్ష్యంగా కార్యాచరణ పెట్టుకుంటామన్నారు. అన్నివేళలా గ్రామీణ వైద్యులకు అండదండలుగా ఉంటామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా మాట్లాడుతూ తమ ఆర్ఎంపీల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు.మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ ( నేరడ) సంఘం వ్యవస్థాపకులు షేక్ నజిరుద్దీన్ జిల్లా కోశాధికారి షేక్ బాబు సాహెబ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం షేక్ చాంద్ పాషా జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ అషా ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్ షేక్ జానీ (శ్రీరాంగిరి) కార్యదర్శులు షేక్ అబ్జల్ షేక్ మస్తాన్ పాషా జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ అహ్మద్ పాష షేక్ వలి షేక్ షాజహాన్ షేక్ నబి షేక్ మన్సూర్ అలీ మహిముధ్ షేక్ బాజీ షేక్ రబ్బాని షేక్ నబీ ఈశాక్ షాక్ పాషా డివిజన్ అధ్యక్షుడు షేక్ జానీమియా షేక్ రంజాన్ పాషా షేక్ మౌలానా షేక్ అఖిల్ అహ్మద్ షేక్ పాషా షేక్ అజీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తాం

### -గ్రివేన్స్ లో బాధితులకు భరోసా కల్పించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బాధితుల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమస్యను చట్టపరిధిలో పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు కుటుంబ వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ బాధితులకు భరోసా కల్పించారు.

# ట్రంక్ లైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక నగర్ నందు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను సోమవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ట్రంక్ లైన్ ఈ కాలనీ గుండా మదర్ డైరీ నుంచి కుంట్లూరు వరకు కలపడం జరుగుతుంది అని తెలిపారు.అయితే మదర్ డైరీ వారు అట్టి ట్రంక్ లైన్ లోపలనుండి తీసుకెళ్లాడానికి అనుమతి ఇవ్వడం లేదు.మరోదారి గుండా తీసుకెళ్లాడానికి అవకాశం లేదని లెవెల్స్ కూడా కలవవు అని కావున ఎట్టి పరిస్థితుల్లో మదర్ డైరీ లో నుంచి ట్రంక్ లైన్ తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలిపారు .అనంతరం మదర్ డైరీ సభ్యులచే మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ఇట్టి ట్రంక్ లైన్ నిర్మించడం జరుగుతుంది అని ఇందులో తప్పు ఏమి ఉందని సుధీర్ రెడ్డి అన్నారు.కావున మీరు అనుమతి ఇవ్వాలని సుధీర్ రెడ్డి కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్, ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

